# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 32 ❖ Issue - 5 ❖ July 2025



OWN AN

# AWARD-WINNING FRANCHISE




With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Volume-32 Issue-5**
**July 2025**


*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**వైభవంగా 24వ తానా మహాసభలు**
16





**తానా మహాసభల్లో ఆకట్టుకున్న ధీం-తానా**
26

నివాళి
**కోట శ్రీనివాసరావు**
38





నివాళి
**బి. సరోజాదేవి**
42

వంశీ
పాలమూరిన జ్ఞాపకాలు
**అదోరకం తన్మయత్వం**
46



## ఇంకా...


Editorial ... 05
TANA President’s Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
రైతు కోసం తానా ... 13
Math Enrichment - Pre Algebra ... 30
Foundation for Higher Level Math-Algebra ... 30
Physics - Newton Laws ... 32
AP Calculus for High School ... 33
Rubik's Cube Solving (Beginners) ... 34
TANA Mid-Atlantic Chess Tournament ... 35
Support Texas Flood Relief ... 37
కథ - నిజం
- శ్రీసుధ మోదుగు ... 54
జ్ఞాపకాలు
మామా! చందమామా!
- ఎ. జగన్నాథ శర్మ ... 60
కవిత - కోణార్క్
- మంత్రి కృష్ణమోహన్ ... 63
సినిమా - భక్తి పెంచుకుంటున్న హీరోలు
- జలపతి & శ్రీ అట్లూరి ... 64



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి, తానా కార్యవర్గానికి అందరికీ నమస్కారం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అతి పెద్ద ప్రవాసాంధ్ర సంస్థ అన్న సంగతి మీ అందరికీ తెలుసు. మరో రెండేళ్లలో తానా సంస్థ ఏర్పడి యాభై వసంతాలు పూర్తి కాబోతున్న తరుణంలో 24వ మహాసభలు జులై 3, 4, 5 తేదీలలో అమెరికా ఆటో రాజధాని డిట్రాయిట్ దగ్గరలోని నోవై నగరంలో అత్యంత స్ఫూర్తిదాయకంగా ఎంతో క్రమశిక్షణతో జరిగాయి. వందలాది వాలంటీర్ల కృషితో నిర్వహణ కమిటీ సారధులు చాపలమడుగు ఉదయకుమార్, నాదెండ్ల గంగాధర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలకు ప్రపంచంలోని అనేక ప్రాంతాల నుండి అతిథులు, ప్రతినిధులు హాజరయ్యి సభలను విజయవంతం చేసారు. ఈ సభలో ప్రముఖ సినీనటులు, వ్యాపారవేత్త మురళీమోహన్‌గారికి జీవన సాఫల్య పురస్కారం అందజేసారు.

వివిధ రంగాలలో పేరొందిన ఒక తరం ప్రముఖులు నెమ్మదిగా కనుమరుగైపోతున్నారు. ఈ నెలలోనే ప్రముఖ సినీనటులు, పద్మశ్రీ గ్రహీత కోట శ్రీనివాసరావుగారు గత నలభై ఏళ్ల తన సినీ ప్రస్థానానికి ముగింపు పలికి వెళ్లిపోయారు. వారు నటించిన సినిమాలు తెలుగు ప్రజలకు చిరకాలం గుర్తుంటాయి. ఒకనాటి అందాల తార బి. సరోజాదేవి కూడా ఈ నెలలోనే మరణించారు. వారిద్దరికీ తానాపత్రిక నివాళులు అర్పిస్తోంది.

గత రెండు సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాల రూపకల్పనలో, నిర్వహణలో పాలుపంచుకున్న తానా గత కార్యవర్గం స్థానంలో నూతన అధ్యక్షులు నరేన్ కొడాలిగారి నాయకత్వంలో కొత్త బృందం బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యవర్గం ఇనుమడించిన ఉత్సాహంతో రాబోయే రెండు సంవత్సరాలు అనేక సామాజిక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలతో తానా ప్రతిష్టను మరింత ముందుకు తీసుకు పోగలరని ఆశిస్తూ, తానాపత్రిక సంపాదకవర్గం వారికి స్వాగతం పలుకుతోంది.

తానాపత్రిక ఒక సామాజికసంస్థ నిర్వహించే పత్రికే అయినప్పటికీ సంస్థ కార్యకలాపాలతోపాటు సాహిత్యానికి చోటు కల్పిస్తూ కథలు, కవితలు, వ్యాసాలు, సినీవార్తలు మొదలైన రచనలతో ఎప్పట్లాగే ఈ నెల కూడా పాఠకులను అలరించడానికి మీ ముందుకు వస్తోంది. ఆదరిస్తారని ఆశిస్తూ...

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt



**NAREN KODALI**

*President*

# President's Message

సోదర సమానులైన ప్రవాస తెలుగువారందరికీ నమస్కారం..

ఏ దేశమేగినా... ఎల్లప్పుడూ సంఘం పట్ల సామాజిక బాధ్యత విద్యుక్తధర్మంగా పాటిస్తూ, ప్రవాస తెలుగు సంస్థ తానాలో 23 సంవత్సరాలుగా ఒక సాధారణ కార్యకర్తగా మొదలై, అత్యున్నత గౌరవంతో మెలుగుతూ... అంతకుమించిన బాధ్యత, భావోద్వేగంతో కార్యాచరణ విధులు నిర్వహిస్తూ... ఈనాడు స్వర్ణోత్సవాలకు అడుగుదూరంలో ఉన్న ప్రవాస తెలుగువారి కీర్తిపతాక తానాసంస్థకు అధ్యక్షునిగా, అంతకుమించి మీ సేవకునిగా మీ ముందు నిలిచాను.

క్రియాశీల అనుభవం, అవగాహన గల నాయకుడిగా ప్రప్రథమంగా నా ముందున్న ప్రస్తుత సమస్యలైన సంస్థ నిధులు తిరిగి రాబట్టటం మరియు ప్రభుత్వ విభాగాలకు ఆవశ్యమైన సమగ్ర సమాచారం అందించటంతోపాటు సంస్థ వైభవాన్ని, సభ్యుల, దాతల విశ్వాసాన్ని రెట్టింపు చేస్తూ ముందుకు సాగుతున్నాం. నాతోపాటు బాధ్యతలు స్వీకరించిన మా పలు విభాగాల కార్యవర్గ సభ్యులు దాతృత్వ, ప్రయోజనోపకార కార్యక్రమాలలో సమిష్టి నిర్ణయాలతో సంయుక్త భాగస్వామ్యంతో ఉన్నత ప్రమాణాలతో బాధ్యతలు, బరువు పంచుకుంటూ అండగా నిలుస్తున్నారు. కాలం విసిరే సమస్యలను సమున్నత అవకాశాలుగా మలుచుకుంటూ సంస్థను స్వర్ణోత్సవ శిఖరాగ్రాన పునఃప్రతిష్ఠించటమే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నాం.

ఇది నాకు గౌరవం కాదు గురుతర బాధ్యత - అందునా భేషజాలు లేకుండా అందరిని కలుపుకు వెళ్లమని దీవించిన 80 వేల మంది సభ్యుల విశ్వాసానికి ప్రతీక. నేను ఒక కార్యకర్తగా ఆపై సేవకుడిగా సాగుతూ సోదర సహకార్యవర్గ సభ్యుల దిశానిర్దేశంతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ... సంస్థ అభివృద్ధి అనే ఒకే ఒక్క దృక్కోణంతో ముందుకు వెళ్తాను అని మాట ఇస్తున్నాను... ఆశీర్వదించండి...

మీ

డా. నరేన్ కొడాలి

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS



**Sudheer Chand Narepalepu**
*New Jersey*



**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Bhakta Balla**
*Foundation Trustee*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Dr. Prasad Nalluri**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Srinivas Oruganti**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________________

Address: ________________________________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: _____________________________________________________

Billing Address: ________________________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# అంగరంగ వైభవంగా 24వ తానా మహాసభలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 24వ ద్వైవార్షిక మహాసభలు డిట్రాయిట్ సబర్బ్ నోవైలోని సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌లో జులై 3వ తేదీన వైభవంగా ప్రారంభమయ్యాయి. మహాసభల మొదటిరోజు కార్య క్రమాలకు దాదాపు 12వేలమంది రావడంతో నిర్వాహకులు ఉత్సాహంగా ఉన్నారు. ఆటలు, పాటలు, సంగీత విభావరులు, సినిమా స్టార్‌ల మాటలు, మెరుపులు, రాజకీయ నాయకుల ప్రసంగాలు వెరసి తానా మహాసభలు వేలాదిమందిని ఆకట్టుకున్నాయి.

జులై 3వ తేదీన జరిగిన బాంక్వెట్ కార్యక్రమాలు తానా కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, కన్వీనర్ ఉదయ్‌కుమార్ చాపలమడుగు. కాన్ఫరెన్స్ నాయకులు సునీల్ పంట్ర, కిరణ్ దుగ్గిరాల, జో పెద్దిబోయిన తదితరుల ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ సందర్భంగా పలు విభాగాల్లో సేవలందించిన వారికి తానా మెరిటోరియస్ అవార్డులను బహుకరించారు. సైంటిఫిక్ రీసెర్చ్, ఎంట్రప్రెన్యూర్‌షిప్‌లో ప్రతిభ చూపినందుకుగాను డా. బెజవాడ శ్రీనివాసరావుకు, మెడిసిన్ విభాగంలో డాక్టర్ ముక్కామల శ్రీనివాస్‌కు, లిటరేచర్ విభాగంలో తానా ఎక్సలెన్స్ అవార్డును డాక్టర్ వడ్లమూడి బాబుకు అందజేశారు.

అకాడమిక్ ఆచీవ్‌మెంట్స్‌కుగాను నాదెళ్ల ప్రణయ్‌కు, ఫైనాన్షియల్ టెక్నాలజీ రంగంలో ప్రతిభ చూపిన యార్లగడ్డ రఘుకు, పొలిటికల్ విశ్లేషకుడు ఆది సతికి, మెడిసిన్,కమ్యూనిటీ సర్వీస్‌కు గానూ డా. కాకర్ల జగన్మోహనరావుకు, సాహిత్య విభాగంలో ప్రసాద్ తోటకూరకు, తెలుగు బ్రాడ్‌కాస్టింగ్‌లో ఉదయగిరి రాజేశ్వరికి, మెడిసిన్, జీన్ థెరపికిగానూ డాక్టర్ ముసునూరు కిరణ్‌కు, ఫైనాన్స్ టెక్నాలజీలో డాక్టర్ పరుచూరి శ్రీనివాస్‌కు, సర్వీస్ విభాగంలో డా. నల్లమోతు





























బ్రహ్మాజీకి, ఎడ్యుకేషన్, కమ్యూనిటీ సర్వీస్‌లో డా. చెరుకుపల్లి నెహ్రూకు, అగ్రికల్చర్ విభాగంలో పాతూరి నాగభూషణంకు, కమ్యూనిటీ సర్వీస్‌లో తిపిర్నేని తిరుమలరావుకు, ఆర్ట్స్ విభాగంలో శ్రీమతి ఆసూరి విజయకు, కళల విభాగంలో శ్రీమతి సంధ్యశ్రీ ఆత్మకూరికి, మెడిసిన్, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డా. కొట్టమసు సాంబశివరావుకు, కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో కోగంటి సునీల్‌కు, ఎడ్యుకేషన్, కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో గోరంట్ల వాసు బాబుకు, సినిమా క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ విభాగంలో మిరియాల అరుణ్‌కు, తానా ప్రత్యేక ప్రశంస అవార్డును కొడాలి నరహరికి, చెరుకూరి రవి, వంకాయల పాటి శ్రీనివాస్‌కు, గోగినేని సతీష్, అప్పలనేని నవీన్, భద్రరాజు సుబ్రహ్మణ్యం, కిలారు అనిల్, ఆలపాటి బిల్హన్, గౌతమ్ అమర్నేని తదితరులకు అవార్డులను బహుకరించారు. పలువురు డోనర్లు, తానా నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ వేడుకలకు తరలివచ్చారు.

జులై 4వ తేదీన కాన్ఫరెన్స్ కార్యక్రమాలు వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 8 వేల మందికిపైగా తెలుగువాళ్లు కుటుంబసమేతంగా ఈ వేడుకలకు తరలిరావడంతో ప్రాంగణమంతా తెలుగు పండుగ వాతావరణం కనిపించింది. దానికితోడు నిర్వా హకులు ఏర్పాటు చేసిన అలంకరణలు, కార్యక్రమాలు తెలుగు వైభవాన్ని మరోసారి అమెరికన్లకు తెలియ జేసాయి.

తానా లీడర్‌షిప్ అంతా కలిసి సావనీర్‌ను విడుదల చేశారు. ఈ ఏడాది భాష, సాహిత్యం, ఇతర రంగాల్లో తానా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సమ్మిళితంగా సావనీర్‌ను రూపొందించారు. సావనీర్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథి రఘురామకృష్ణంరాజుకి సావనీర్‌ను అందజేశారు. తానా బోర్డ్ ఛైర్మన్ నాగేంద్ర కొడాలి, ఫౌండేషన్ ఛైర్ శశికాంత్ వల్లేపల్లి, ప్రెసిడెంట్



ఎలెక్ట్ నరేన్ కొడాలి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ శ్రీనివాస్ లావు, సెక్రటరీ రాజా కసుకుర్తి, ట్రెజరర్ భరత్ మద్దినేని, కాన్ఫరెన్స్ కోర్ కమిటీ సభ్యులు, తానా మాజి ప్రెసిడెంట్లు, కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ ఉదయ్‌కుమార్, ఛైర్మన్ గంగాధర్ నాదెండ్ల, మురళీమోహన్, సావనీర్ కమిటీ సభ్యులు తదితరులంతా కలిసి ఈ సావనీర్‌ను విడుదల చేశారు.

సుమారు వందమంది కళాకారుల 'తరతరాల తెలుగు వైభవం' పై ప్రదర్శనలు ఇచ్చారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టేలా కళారత్న కేవీ సత్యనారాయణ డైరెక్ట్ చేసిన ఈ నృత్యరూపకం అందర్నీ ఆకట్టుకుంది. గౌతమీపుత్ర శాతకర్ణి, కాకతీయుల రుద్రమ, శ్రీకృష్ణ దేవరాయలు వంటి మహోన్నత తెలుగు చక్రవర్తులను ఈ ప్రదర్శనలో గుర్తు చేసుకున్నారు. అలాగే కవిత్రయం, బమ్మెర పోతన, అల్లసాని పెద్దన, వేమన, అన్నమయ్య, శ్రీ రామదాసు, త్యాగరాజు వంటి కవుల విశేషాలను వివరించారు.

కాన్ఫరెన్స్ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, కన్వీనర్ ఉదయ్‌కుమార్ చాపలమడుగు, గంగాధర్ నాదెళ్ల జ్యోతి వెలిగించి ప్రారంభించారు. బోర్డ్ చైర్మన్ నాగేంద్ర కొడాలి, ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, ప్రెసిడెంట్ ఎలక్ట్ నరేన్ కొడాలి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ శ్రీనివాస్ లావు, మాజీ అధ్యక్షులు హనుమయ్య బండ్ల, ప్రసాద్ తోటకూర, జయరాం కోమటి, లావు అంజయ్య చౌదరితోపాటు కాన్ఫరెన్స్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ నుంచి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, కామినేని శ్రీనివాస్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, నటుడు మురళీమోహన్ ప్రసంగించారు. భగవద్గీత ప్రవచనకర్త గంగాధర్ శాస్త్రి, సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఉభయ గోదావరి జిల్లాల ఎన్నారైల సమావేశం, కృష్ణాజిల్లా ఎన్నారైల మీట్, అమరావతి ఎన్నారైల సమావేశం జరిగాయి. ఇందులో ఆయా ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులతో పాటు ఎన్నారైలు పాల్గొని ఆయా జిల్లాలకు అవసరమైన విషయాలపై చర్చించారు.

తానా రెండో రోజున కూడా పలువురిని ఘనంగా సత్కరించారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తెలుగు చిత్రపరిశ్రమకు చేసిన సేవను గుర్తిస్తూ తానా ఎన్టీఆర్ అవార్డుతో సత్కరించింది. తెలుగు సినీరంగానికి చెందిన










ఐశ్వర్య రాజేష్, నిఖిల్, రాజేంద్రప్రసాద్, యెర్నేని నవీన్ తదితరులను తానా నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు ప్రసంగించి తానా చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఎన్నారైల కృషిని అభినందించారు. ఫ్యాషన్ షో, సాంస్కృతిక ప్రదర్శనలు, సునీత, ఎస్పీ చరణ్‌ల సంగీత విభావరి ఆకట్టుకున్నాయి. సుమ వ్యాఖ్యాతగా కార్యక్రమాలను ఆకట్టుకునేలా నిర్వహించారు.




రెండవ రోజు జరిగిన సాహిత్య కార్యక్రమాల్లో 'సాహిత్యం నుండి సినిమాల్లోకి' సదస్సులో రెంటాల జయదేవ, చంద్రహాస్, కిరణ్‌ప్రభ పాల్గొన్నారు. 'కుర్రకారు-తెలుగు నారు' సదస్సులో మద్దిపాటి కృష్ణారావు, వాసిరెడ్డి నవీన్, బెజవాడ విశాల్, పల్లె సుమన, నిమ్మగడ్డ శివాని పాల్గొన్నారు. 'తెలుగుభాష-ఫలాలు' సదస్సులో పరుచూరి శ్రీనివాస్, అన్వర్, కందిమళ్ల సాంబశివరావు, 'తెలుగు జీవనది' సదస్సులో ఈమని శివనాగిరెడ్డి, గారపాటి ఉమామహేశ్వరరావు, కన్నెగంటి రామారావు, గీతామాధవి పాల్గొని ప్రసంగించారు.








## తానా ముగింపు వేడుకల్లో సమంత జోష్... అదిరిపోయిన తమన్ సంగీతం

చివరి రోజున క్రేజీ హీరోయిన్ సమంత రాకతో ఆడిటోరియం కిక్కిరిసిపోయింది. మరోవైపు తమన్ సంగీతవిభావరితో దద్దరిల్లి పోయింది. చివరిరోజు వేడుకలను తిలకిం చేందుకు దాదాపు 15వేలమందికి పైగా హాజ రయ్యారు. ఆటలు, పాటలు, సంగీత విభా వరులు, సినిమాస్టార్ల మాటలు, మెరుపులు, రాజకీయనాయకుల ప్రసంగాలు వెరసి తానా మహాసభలు మూడు రోజులపాటు అంగ రంగ వైభవంగా సాగాయి.

చివరిరోజున జానపద నృత్యాలు, పాటలు వంటి పలు కార్యక్రమాలు జరిగాయి. మహాసభల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన టీమ్‌లకు అవార్డులు బహుకరించారు. అమెరికాలోని యూత్‌తో సినిమా నృత్య కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక కళా కారులు ప్రదర్శించిన గోపికా నృత్యం, గజేంద్రమోక్షం నాటకం, శ్రీవారి వైభవం నృత్యరూపకం, హైదరాబాద్ లోని అక్షర గ్రూపు ప్రదర్శించిన నందకిషోరుడు శాస్త్రీయ నృత్యం, కృష్ణం వందే జగద్గురుమ్ ఫ్యూషన్ డ్యాన్స్, మోహినీ భస్మాసుర నృత్యరూపకం వంటి కార్యక్రమాలు అలరించాయి. ఇంద్రనీల్ శివతాండవం ఆకట్టుకుంది. మీట్ అండ్ గ్రీట్ పేరుతో మహాసభలకు వచ్చిన సినీ నటీనటులతో జరిగిన కార్యక్రమంలో ఐశ్వర్య రాజేష్, నిఖిల్ సిద్ధార్థ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి స్టార్ హీరోయిన్ సమంత కూడా హాజరవడం ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపింది. తనకు ఈ వేదికపై నిలబడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పిన సమంత, తను ప్రతి ఏడాది తానా

గురించి వింటూనే ఉన్నానని చెప్పుకొచ్చారు. ఏ మాయ చేశావే చిత్రం నుంచే తమలో ఒకరిగా చూసిన తెలుగు వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. తాను ఏ నిర్ణయం తీసుకునేటప్పుడైనా తెలుగువారు ఏమనుకుంటారు? అనే ఆలోచిస్తానని చెప్పారు. 'నాకు ఒక ఐడెంటిటీ, ఒక ఇల్లు... నేను ఇక్కడే ఉండాలనే ఫీలింగ్ అందించింది మీరే,' అని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు.

మహాసభల చివరిన సంగీత దర్శకుడు తమన్ సంగీత విభావరి ఎంతో ఉత్సాహంగా జరిగింది. సూపర్ హిట్ చిత్రాల్లోని పాటలకు ఆయన చేసిన సంగీతం వచ్చినవారిని ఉర్రూతలూగించింది. ఆయన పాటలు, సంగీతానికి ఎంతోమంది డ్యాన్స్‌లు చేయడం విశేషం.

## మురళీమోహన్‌కు తానా 'జీవితసాఫల్య పురస్కారం'

రాజకీయవేత్తగా, వ్యాపారవేత్తగా, నటునిగా, నిర్మాతగా, సమాజసేవామూర్తిగా ఎన్నో ఉన్నతమైన కార్యక్రమాలు చేపట్టిన మురళీమోహన్‌గారిని తానా 24వ కాన్ఫరెన్స్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు 'తానా జీవనసాఫల్య పురస్కారాన్ని' తానా కార్యదర్శి వెంకట (రాజా) కసుకుర్తి, బోర్డ్ ఛైర్మన్ నాగేంద్ర కొడాలి అందించారు. ఆ సందర్భంగా నటకిరీటి




రాజేంద్రప్రసాద్, ఫౌండేషన్ ఛైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ నరేన్ కొడాలి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు, తానా మాజీ ప్రెసిడెంట్లు, కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ ఉదయ్‌కుమార్, ఛైర్మన్ గంగాధర్ నాదెండ్ల తదితరులు మురళీమోహన్‌ను అభినందించారు. తనను గౌరవించిన తానాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. 1987లో తొలి సారి తను తానా సభకు వచ్చానని, ఆ తర్వాత దాదాపు అన్ని సమావేశాలకు వచ్చానని గుర్తు చేసుకున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్. నాయుడును తెలుగుతేజం అవార్డుతో సత్కరించారు. బిఆర్ నాయుడు రాలేకపోవడంతో ఆయన బదులు టీవీ5 మూర్తి, ఎల్.వి. ప్రసాద్ అవార్డును ఆయన మనవరాలు రాధ అందుకున్నారు. గుత్తికొండ రవీంద్రనాథ్ స్మారక సేవా పురస్కారం డా॥ ఈదర్ లోకేష్‌కు అందజేశారు.




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
24th TANA CONFERENCE




BHAKTA BALLA
Foundation Trustee



కొత్త కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించే ముందు ప్రస్తుత కార్యవర్గం తరఫున కార్యదర్శి వెంకట (రాజా) కసుకుర్తి ఈ రెండేళ్లలో తానా చేసిన కార్యక్రమాల గురించి వివరిస్తూ కొత్త కార్యవర్గం నిర్వహణలో తానా మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కోరుతూ వారికి స్వాగతం పలికారు.

## కొత్త కార్యవర్గం

మహాసభల చివరిరోజున తానా కొత్త ప్రెసిడెంట్‌గా నరేన్ కొడాలి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ టీమ్, కొత్తగా ఎన్నికైన బోర్డ్ సభ్యులు, ఫౌండేషన్ టీమ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీనివాస్ లావు (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), సునీల్ పంత్రా (సెక్రటరీ), వెంకట(రాజా) కసుకుర్తి (ట్రజరర్), లోకేష్ కొణిదెల (జాయింట్ సెక్రటరీ), రాజేష్ యార్లగడ్డ (జాయింట్ ట్రజరర్), కృష్ణప్రసాద్ సోంపల్లి (ఇంటర్నేషనల్ కోర్డినేటర్), మాధురి ఏలూరి (హెల్త్ సర్వీస్ కో ఆర్డినేటర్), నాగ మల్లేశ్వరరావు పంచుమర్తి (స్పెషల్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్), పరమేష్ దేవినేని (మీడియా కోఆర్డినేటర్), సాయి బొల్లినేని (కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్), సోహ్ని అయినాల (ఉమెన్స్ సర్వీసెస్ కో ఆర్డినేటర్), సాయిసుధ పాలడుగు (కల్చరల్ సర్వీసెస్ కో ఆర్డినేటర్), సునీల్ కాంత్ దేవరపల్లి (సోషల్ వెల్ఫేర్ కో ఆర్డినేటర్), శివలింగ ప్రసాద్ చావా (స్పోర్ట్స్ కో ఆర్డినేటర్), వెంకట్ అడుసుమిల్లి (ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్), వెంకట్ సింగు (బెనిఫిట్స్ కో ఆర్డినేటర్)గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఫౌండేషన్ ట్రస్టీలుగా శ్రీకాంత్ దొడ్డపనేని, కిరణ్ దుగ్గిరాల, త్రిలోక్ కంతేటి, సతీష్ కొమ్మన, దేవేంద్రరావు లావు, ఠాగూర్ మల్లినేని, సతీష్ మేకా, శ్రీనివాస్ ఓరుగంటి, మధుకర బి. యార్లగడ్డ, ఫౌండేషన్ డోనర్ ట్రస్టీలుగా శ్రీనివాస్ చంద్ గొర్రెపాటి, ప్రసాద నల్లూరి, బోర్డ్ డైరెక్టర్లుగా వెంకట్ కోగంటి, భరత్ మద్దినేని, జనార్ధన్ నిమ్మలపూడి, అనిల్ చౌదరి ఉప్పలపాటి, నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి బాధ్యతలు చేపట్టారు.

ఇలా ఎన్నో కార్యక్రమాలతో మూడురోజులపాటు తానా మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలను విజయవంతం చేసిన అందరికీ కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, కన్వీనర్ ఉదయ్‌కుమార్, సునీల్ పంత్ర, కిరణ్ దుగ్గిరాల, జో పెద్దిబోయిన తదితరులు ధన్యవాదాలు తెలిపారు.



# తానా మహాసభల్లో ఆకట్టుకున్న ధీమ్ తానా

## విజేతలకు బహుమతుల ప్రదానం

తానా 24వ మహాసభల వేదికపై జరిగిన ధీమ్‌తానా ఫైనల్స్ పోటీలకు మంచి స్పందన వచ్చింది. ధీమ్ తానా చైర్ నీలిమ మన్నె ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వివిధ నగరాల్లో రీజినల్ పోటీలను నిర్వహించారు. ఈ ప్రాంతీయ పోటీలకు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. మహాసభల వేదికపై జరిగిన ఫైనల్ పోటీలలో 11 ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 400 మందికి పైగా కళాకారులు పాల్గొని కొత్త రికార్డు సృష్టించారు. వేదికపై ప్రదర్శించిన ఈ అసాధారణ ప్రతిభకు న్యాయనిర్ణేతలు మంత్రముగ్ధులయ్యారు. ఉత్తర అమెరికాలో అద్భుతమైన ప్రతిభావంతులు ఉన్నారని ఈ పోటీలు మరోసారి నిరూపించాయి. విజేతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ ఇతర ప్రముఖులు బహుమతులను అందించారు. ఈ పోటీల్లో గెలిచినవారిని, పాల్గొన్నవారిని ధీమ్ తానా కమిటీ నాయకులు అభినందించారు.



### సినీ నృత్య విభాగ విజేతలుగా

సబ్-జూనియర్స్ విభాగంలో ఆకర్ష వారణాసి, మోక్షిల నాయుడు దుంపల, ఈవా రషీద్, జియాన కొంద్ర, అక్షిత బాలకుమార్‌లు విజేతలుగా; రన్నరప్‌గా సుక్రిత్ తుమికి, ఆర్నికా గోరిజావోలు, అభినవ్ కోగంటి, వరేణ్య చీమలకొండ, శౌర్య రుద్ర ఆత్మకూరి, కృతార్థ్ ఏలటి, అకిరా తొట్టెంపూడి, అభిషిక్త్ ఇరుజొల్ల, ద్వితీయ రన్నరప్ లుగా ఆశ్నా మంచినబెలే, శ్రేవైష నల్లాల, ఆద్యాశ్రీ ఇండగుల, భవిష్య కసు, లాస్య కొప్పుకులా నిలిచారు.









జూనియర్స్ విజేతలుగా ఆరాధ్య తుమికి, ఆద్రిజా ముత్యాల, ఫణి సాయి అమేయ పెటేటి, పాయల్ కుమార్ పిల్ల, దీదీప్య శిరేమామిల్ల, యక్షిత్ ఏలటి, ఆర్నవ్ ముత్యాల, తమాన్ మొగిలి; ప్రథమ రన్నరప్‌గా రాయన్ష్ బొద్దు, అక్షిత బొద్దు, ద్వితీయ రన్నరప్‌గా లాస్రిత బోరుసు, లక్ష్మి సహస్ర కుమ్మరశెట్టి నిలిచారు.

సీనియర్స్ విభాగంలో విజేతలుగా సహస్ర తుపాకులా, నందిని దాసరి, ప్రథమ రన్నరప్‌గా హిమ ఆదిమూలం, అపూర్వ స్వామిశెట్టి, హన్సిని చల్లా, నక్షత్ర అబ్బూరి, జేష్ఠ చామర్తి, సంజన ధనశేఖర్, యశ్వి దేవభక్తుని. ద్వితీయ రన్నరప్‌గా ఆలేఖ్య వేలగ, సహస్ర సురవరపు, ధృతి తల్లూరి, వైష్ణవి చిలుములా, స్నిగ్ధ బూర్ల, వైష్ణవి మన్నవ నిలిచారు.

అడల్ట్స్ విభాగంలో విజేతలుగా వీణ యేటూరు, కస్తూరి జయచంద్రన్, లక్ష్మి జయంతకుమార్, లావణ్య పెరతోటి, హిమాశ్రీ కండీ, శ్రావ్య గద్దె; ప్రథమ రన్నరప్‌లుగా స్వాతి గోపాలా, సౌజన్య యర్రంరెడ్డి, భవ్య పెంచాల, సౌజన్య దీవేల, హరిత, అవ్ని, కార్తీక్, విశిష్ట, పరిణీత, రిద్ధి నిలిచారు.

## శాస్త్రీయ నృత్య విజేతలుగా

సబ్-జూనియర్స్ విభాగంలో విజేతలుగా శ్రేష్ఠ పాండే, నాగ పరిణీత ఓగేటి, అన్య నన్నపనేని, దేవంశి బిడ్డల; ప్రథమ రన్నరప్‌గా వర్షిణి దొంగరి, శ్రేణ శ్రీహిత, ద్వితీయ రన్నరప్‌గా అక్షిత బాలకుమార్, ఆకర్ష వారణాసి, ఈవా రషీద్, నైనాశ్రీ గొట్టిపాటి, రేనాశ్రీ గొట్టిపాటి, మోక్షిల నాయుడు దుంపల నిలిచారు.

జూనియర్స్ విభాగంలో విజేతలుగా లాస్య బోల్లెం పల్లి, శ్రీవేద సుంకరి, లాస్య పొలోజు, సాయిసాన్వి మక్కపాటి, హరిణి బాలాజీ, దీప్షిక తంగెళ్ల; ప్రథమ రన్నరప్‌లుగా లాహరి వైద, విభ నరపరాజు, శ్లోక దేవభతుని, శ్రేయ కాకసాని, చార్వి వేణిశెట్టి, ద్వితీయ రన్నరప్‌లుగా అక్షయ వేలంపల్లి, థాన్సి తాతిపాముల ఉన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేతలుగా అనుశ్రీ మానేపల్లి, సహస్ర గాదే ఎంపికయ్యారు. ప్రథమ రన్నరప్‌గా ద్యుతి, నిహాల్ బండ్ల నిలిచారు.

అడల్ట్స్ విభాగంలో విజేతలుగా సాధన ఆదివి, మౌనిక దుర్భా, ఆశ్రిత ఆకులా, ప్రథమ రన్నరప్‌లుగా శిల్ప బజ్జూరి, శ్రిత రెపాల నిలిచారు.

## శాస్త్రీయ గానం

సబ్-జూనియర్స్ విభాగంలో విజేతగా రుహిక మాణికంటి, ప్రథమ రన్నరప్‌గా ఆరోన్ పొన్నంరెడ్డి, ద్వితీయ రన్నరప్‌గా వైష్ణవి వాడిగచెర్ల నిలిచారు.

జూనియర్స్ విభాగంలో విజేతగా హర్షిత నెలాభొట్ల ఎంపికయ్యారు. ప్రథమ రన్నరప్‌గా శ్రీనిత్య చెరుకూరి, ద్వితీయ రన్నరప్‌గా సంయుత కోమలి నిలిచారు.

సీనియర్స్ విభాగంలో విజేతగా అద్వైత్ బొందుగుల; ప్రథమ రన్నరప్ గా రుజుల ఖాదరి, ద్వితీయ రన్నరప్‌గా హర్షిత వంగవేటి ఉన్నారు.















అడల్ట్స్ విభాగంలో విజేతలుగా శ్రీ రంజిత శెట్టలూరు, ప్రథమ రన్నరప్‌గా మస్తాన్ వెంపల్లి, ద్వితీయ రన్నరప్‌గా ప్రియాంక దండిభట్ల ఉన్నారు.

సినీ గాన విజేతలుగా సబ్-జూనియర్స్ విభాగంలో ధాన్విక తబ్జుల్ విజేతగా నిలిచారు. ప్రథమ రన్నరప్-సియా అదెం, ద్వితీయ రన్నరప్-కృష్ణ చంద్రగిరి.




జూనియర్స్ విభాగంలో ఉమ వేములపల్లి విజేతగా, ప్రథమ రన్నరప్‌గా రిత్విక తబ్జుల్, ద్వితీయ రన్నరప్‌గా అధిప్ పిసిపాటి నిలిచారు.

సీనియర్స్ విభాగంలో విజేతగా అద్వైత్ బొందుగుల, ప్రథమ రన్నరప్‌గా ఐశ్వర్య నన్నూర్, ద్వితీయ రన్నరప్‌గా రిషిత్ గద్దె నిలిచారు.

అడల్ట్స్ విభాగంలో విజేత శ్రీరంజిత శెట్టలూరు కాగా ప్రథమ రన్నరప్ రాధా మాధురి కోటంరాజు, ద్వితీయ రన్నరప్ ప్రశాంత్ ఆర్రమ్ ఉన్నారు.

## బ్యూటీ పేజెంట్ విజేతలు

మిస్ తానా 2025 విజేతగా ఆస్థా మామిడి, ప్రథమ రన్నరప్‌గా మోహన గ్రీష్మ గుడిమల్ల, ద్వితీయ రన్నరప్‌గా గీతిక పిల్లలమర్రి ఉన్నారు.

మిస్ టీన్ తానా 2025 విజేతగా మైథిలి గోవిందమ్, ప్రథమ రన్నరప్‌గా శ్రీనిక తన్వి నీల, ద్వితీయ రన్నరప్‌గా సంజన పొట్లూరు నిలిచారు. మిసెస్ తానా 2025 పోటీల్లో స్వప్నికా రాతకొండ విజేతగా నిలిచారు. ప్రథమ రన్నరప్ గా హర్షిణి తనుకు, ద్వితీయ రన్నరప్‌గా ప్రశాంతి సుధా కోస్గి నిలిచారు.

www.techinsuranceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE




PROTECT THE THINGS THAT MATTER MOST!

MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

# MATH Enrichment - Pre Algebra

Pre Algebra is an introductory course in math and it is Intended for students Age 10 Years and Above.

- Strong math skills boosts a student's confidence in academics.
- Typically a student with strong PreAlgebra skills is likely to be placed in advanced math tracks in higher grades.

**Age:** 10 to 12 Years (Grades 5 & 6)

**Participation Fees:** $10 (All the proceeds go to charity)

**Dates & Time:** Every Monday & Thursday from 6PM to 7.30PM EST

August 4th, 7th, 11th, 14th, 18th, 21st.

Please encourage your kids to participate. Each student gets 6 training sessions and a sum of 9 to 10 Hours of training in this camp.




**Registration Link:** https://events.tana.org/event/tana-academic-boost

# Foundation for Higher Level Math- ALGEBRA

Strong Algebra skills in middle school provide a range of academic advantages and it is Intended for the students Age 13 years and above.

- Algebra is the gateway to advanced math subjects such as geometry, trigonometry, calculus, and statistics.
- Algebra encourages student logical thinking and structured problem-solving.
- Mastering a challenging subject like algebra builds the student self-confidence.

**Age:** 13 Years and above (Middle School)

**Participation Fees:** $10 (All the proceeds go to charity)

**Dates & Time:** Every Monday & Thursday from 7.30PM to 9PM EST

August 4th, 7th, 11th, 14th, 18th, 21st.

Please encourage your kids to participate. Each student gets 6 training sessions and a sum of 9 to 10 Hours of training in this camp.




**Registration Link:** https://events.tana.org/event/tana-academic-boost

# PHYSICS - Newton Laws

Newton's Laws of Motion explained in a way that's easy for middle school kids to understand. It helps them in science and prepares them for high school science, careers in engineering, space, and technology.

- Newton's laws help kids understand why things move or don't move.
- Learning the laws encourages kids to think logically and solve problems.

**Age:** 13 Years and above (Middle School)

**Participation Fees:** $10 (All the proceeds go to charity)

**Dates & Time:** Every Tuesday & Wednesday from 7.30PM to 9PM EST

August 5th, 6th, 12th, 13th, 19th, 20th.

Please encourage your kids to participate. Each student gets 6 training sessions and a sum of 9 to 10 Hours of training in this camp.




**Registration Link:** https://events.tana.org/event/tana-academic-boost

# AP Calculus for High School Students

AP Calculus- AP Calculus builds problem-solving, logical thinking, and analytical skills for high school students.

Learning AP Calculus gives you the confidence and it helps to build the academic independence. You'll have a head start in college math and science courses.

**Age:** 15 Years and above (High School)

**Participation Fees:** $20 for 6 Sessions (All the proceeds go to charity)

**Dates & Time:** Every Tuesday & Wednesday from 6PM to 7.30PM EST

August 5th, 6th, 12th, 13th, 19th & 20th.

Please encourage your kids to participate. Each student gets 6 training sessions and a sum of 9 to 10 Hours of training in this camp.




**Registration Link:** https://events.tana.org/event/tana-academic-boost

# Rubik's Cube Solving (Beginners)

Is your child fascinated by the colorful, twisty 3x3 Rubik's Cube? Do they love solving puzzles and learning new skills? Then, TANA is conducting Rubik's Cube solving Summer Camp for them. Hurry Up and Reserve your seat before it fills up..

**Age:** 7/8 Years and above.

**Participation Fees:** $10 for 6 sessions (All the proceeds go to charity)

**ProgramSchedule:** Every Saturday & Sunday @ 11AM to 12PM EST - August 2nd, 3rd, 9th, 10th, 16th, 17th

**What your child will learn:**

- How to solve the Rubik's Cube step-by-step
- Fun cube challenges and speed-solving tricks
- Brain-boosting skills like focus, memory, and problem-solving.




**Registration Link:** https://events.tana.org/event/tana-academic-boost

# TANA MID-ATLANTIC 2025 Chess Tournament




Chess encourages children learn to focus, plan, and persevere through challenges, building self-confidence. TANA Mid-Atlantic team is conducting Chess Tournament to encourage kids and Adults to take up the challenge!

Please register for TANA MID-ATLANTIC 2025 Chess Tournament.

**Date:** 08/09/2025 12:30 PM

**Location:** Tri - Bridges Chess Club, 666 Exton Commons, Exton, PA 19341

**Contact Details:**

Phani Kantheti- 610-620-4135

Nayudamma Yalavarthi- 617-510-2799

**Registration Link:** https://events.tana.org/public/event/tana-mid-atlantic-chess-2025

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



**Aerospace**



**Automative**



**Medical**




**Industraial Automation**

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

# Support Texas Flood Relief

TANA fellow communities in Texas are facing devastating losses due to the recent floods.

TANA (Telugu Association of North America) has launched a fundraiser to provide urgent relief and support to those affected. Every dollar counts and can help bring hope, shelter, and essentials to families in need.

Every donation makes a difference.

- 100% of funds will go toward trusted on-the-ground relief efforts.
- Please donate and share to help us reach more hearts.
- Please donate and share: FaceBook Donation Page
- Please donate and share: Donate Here

Let's stand together in this time of need.

**#TANA #TexasFloodRelief #TANAcares #SupportTexas #TogetherWeCan**









## సకల సినీ పాత్రలకు పెట్టని కోట

# కోట శ్రీనివాసరావు



*శివ'లో అతను మాచిరాజు 'అతడు'లో బాజిరెడ్డి పవర్‌జోన్‌లో అలాంటివాడుంటాడు కోటలాగా. 'అహ నా పెళ్ళంట'లో భిక్షపతి 'ఆమె'లో అంతకంటే పిసినారి ప్రతి వీధిలో ఉంటాడు కోటలాగే. 'భద్రం బీ కేర్‌ఫుల్ బ్రదరూ'... 'మందుబాబులం మేము మందుబాబులం'... మిడిల్‌క్లాస్ పార్టీల్లో పెగ్గుపెగ్గుకొక కోట... ఆ సినిమాలో తండ్రి... ఈ సినిమాలో తాతా... 'చెబాష్... చెబాష్... చెబాష్' ఉత్సాహపరిచే బాబాయ్... తెలుగు తెరపై ఆల్‌రౌండర్ కోట. 1985 'ప్రతిఘటన' నుంచి 2015 'సన్నాఫ్ సత్యమూర్తి' వరకు ప్రేక్షకుల హృదయాలను గెలుస్తూనే ఉన్నాడు. దిగంతాలకేగినా నేలన మిగిలిపోయాడు. కోట శ్రీనివాసరావుగారికి తానా నివాళులు అర్పిస్తోంది.*

కోట శ్రీనివాసరావు తన ముఖంతో కంటే ముందు తన మాటతో ప్రేక్షకులకు తెలిశారు.

అవును, ప్రతిఘటన సూపర్ హిట్ అయ్యాక వెంటనే డైలాగులు మార్కెట్‌లోకి క్యాసెట్లుగా వచ్చేశాయి. అప్పటికి ఆ సినిమా చాలా ఊళ్లకు వెళ్లనే లేదు. ఈలోపు క్యాసెట్లలో డైలాగులు వినసాగారు జనం. అందులో తెలంగాణ భాషలో మాట్లాడే ఒక పాత్ర వారిని ఆశ్చర్య పరిచి కొత్తగా అనిపించింది. మూసకట్టు తెలుగు సినిమాల్లో తెలంగాణ మాటను ఆ మాత్రమైనా పలికించినవారు అప్పటివరకూ లేరు. ఏదడిగినా, 'పై కమిటీని అడిగి జెపుతా,' అనే పాత్ర ఆ నటుడికి జన సామాన్యంలో మొదటిసారి గుర్తింపు తెచ్చింది. అందరూ ఆ నటుడిది తెలంగాణ అయి ఉంటుందని అనుకున్నారు. కాదు... కృష్ణాజిల్లా కంకిపాడు.

చిరంజీవి, కోట శ్రీనివాసరావు ఒకే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ సినిమా 1978లో వచ్చిన ప్రాణం ఖరీదు. కాని 1985 వరకూ కోటకు మళ్లీ సినిమాలు చేసే వీలు రాలేదు. బ్యాంకు ఉద్యోగమూ... బాధ్యతలూ... నాటకాలూ. అయితే నాటకాలు వేసేవారు సినీ దర్శకుల కంటపడటం సులభం. క్రాంతికుమార్, టి. కృష్ణ, జంధ్యాల అలా అవకాశాలు ఇచ్చినవారే. టి. కృష్ణ ప్రతిఘటనలో రాజకీయ నాయకుడి వేషం వేయిస్తే బాబాయ్ అబ్బాయ్‌లో అప్పులిచ్చి బాలకృష్ణ, సుత్తి వీరభద్రరావుల వెంటపడే గ్యాంగులో ఒకడిగా చూపించారు జంధ్యాల.

అయితే సినిమాలో కోటకు ఆ అప్పు తిరిగి రాక పోగా పులి మీద పుట్రలా నిర్మలమ్మ మనవరాలైన పావలా శ్యామల పెళ్లి చేసుకోమని వెంటపడుతుంటుంది. రెండు పాత్రలూ నవ్వించేవే. అందుకే అహ నా పెళ్లంటలో పిసినారి పాత్రకు కోట గుర్తుకు వచ్చారు రామా నాయుడుకు. వాస్తవానికి ఆ పాత్ర రావు గోపాలరావు వేయాలి. కోటకు రాసిపెట్టి ఉంది. 'నాకేంటి' అని కోట

ప్రేక్షకులను చూస్తూ అరచేతిలో అరచేతితో తాళం వేస్తే ప్రేక్షకులు ఎంతెంత ఇచ్చారనీ. ఇప్పటివరకూ... ఇకపైనా.. అభిమానం!

కోటది నాగభూషణం స్కూలు. సీరియస్ విలన్ లుగా రాణించిన కైకాల, రావు గోపాలరావుల అంశ కోటలో ఉన్నా కోట ఎప్పటికీ వారిలా సీరియస్ విలన్‌గా ఉండిపోలేదు. కామెడీ టచ్ ఉంటే చెలరేగుతారు. నాగభూషణం కూడా అంతే. అందుకే కోటలో నాగభూషణం మేనరిజమ్స్ కనిపిస్తాయి. నాగభూషణాన్ని ఇన్‌స్పయిర్ చేసిన తమిళ నటుడు ఎం.ఆర్. రాధ బాడీ లాంగ్వేజ్ మాట విరుపు కూడా కోటలో ఉన్నాయి. మాటను నెమ్మది చేసి పెంచడం ఎం.ఆర్. రాధ స్టయిల్. నాన్ సీరియస్‌గా కనిపించే సీరియస్ విలన్. శత్రువులో కోడి రామకృష్ణ కోటను సీరియస్ విలన్‌గానే చూపిద్దామనుకున్నారు. కాని 'ఈ హోటల్‌లో జలపాతాలు ఎవరు పెట్టార్రా బాబూ'... అని చేతులు నెత్తిమీద వేసుకుంటే ప్రేక్షకులు భయపడుతూనే నవ్వారు. 'థ్యాంక్స్' అనే అతని మేనరిజమ్‌ని ఫాలో అయ్యారు.

తమిళంలో గౌండర్ మణి, సెంథిల్ ద్వయం చేస్తున్న కామెడీకి తెలుగు రిప్లికాగా కోట, బాబూమోహన్ తయారుకావడం సినిమాల సక్సెస్‌కు కారణమైంది. మామగారు (1990)లో మొదలైన ఈ కామెడీ దాదాపు పదేళ్లు ఒక ఊపు ఊపింది. కోట సెట్స్ మీద మాటలు పేల్చడంలో ఘనులు. 'కథలు లేక తెలుగు సినిమా కదల్లేక పోతోంది' అనేవారాయన. కథలు లేక వరుసపెట్టి సాగిన తమిళ రీమేకుల్లో కోటకు పాత్రలు దొరుకుతూ వెళ్లాయి.

అంతేకాదు ఆయన తన అద్భుతమైన టైమింగ్‌తో గౌండర్‌మణి, మణివణ్ణన్, రాధారవి... తదితరుల పాత్రలకు డబ్బింగ్ చెప్పి సినిమాలు హిట్ కావడానికి కారకులు అయ్యారు. ఒకే ఒక్కడు, ప్రేమలేఖ సినిమాల్లో మణివణ్ణన్‌కు కోట డబ్బింగ్ చెప్పిన తీరు ఆ రంగంలో కృషి చేసేవారు తప్పక పరిశీలించదగ్గది.

దర్శకులే ఆర్టిస్టులను తయారుచేస్తారు. కోటకు ఆ సంగతి తెలుసు. నేను డైరెక్టర్ల ఆర్టిస్టును అని అంగీకరించేవారు. కోట కెరీర్‌లో ఇద్దరు ముగ్గురు దర్శకులు చాలా ముఖ్య పాత్ర పోషించారు. జంధ్యాల ఎలాగూ సరే. కాని జంధ్యాల శిష్యుడుగా రంగప్రవేశం చేసిన ఇ.వి.వి. సత్యనారాయణ కోటను తన సినిమాలకు ముఖ్య బలంగా చేసుకున్నారు. సీతారత్నంగారి అబ్బాయితో మొదలైన ఈ కాంబినేషన్ ఇ.వి.వి. చివరి సినిమా వరకూ కొనసాగింది. *420*లో కోటతో చేయించిన ఎస్.ఐ. పాత్రను హలో బ్రదర్‌లో రిపీట్ చేసి ఎస్.ఐ. తాడి మట్టయ్య పాత్రను గుర్తుండిపోయేలా చేశారు.



ఇ.వి.వియే కోటను వెంకటేశ్‌కు తండ్రిలా చూపించే సాహసం చేసి ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలును సూపర్ హిట్ చేశారు. కోట ఆ పాత్రను అలవోకగా నమిలేశారు. ఇ.వి.వి.యే కోటను మా నాన్నకు పెళ్లి సినిమాలో తాత పాత్రకు ప్రమోట్ చేశారు. ఇక *జంబలకిడి పంబ*లో కోటను ఎవరు మరువగలరు? షాట్ మొదలుకావడమే తలకు తుండు ముడివేసి తులసి కోట చుట్టూ తిరుగుతుంటారు.

ఇక కోట, బ్రహ్మానందంల మధ్య సాగే లాంఛనాల డైలాగులు అందరికీ కంఠోపాఠమే. కోట అడిగిన మగపడుచు లాంఛనాలకు బ్రహ్మానందం జవాబు, 'అర్ధ నూట పదహార్లు... రెండు జబ్బల బనీన్లు. ఒక కరీం బీడీ కట్ట'...

ఇ.వి.వితో సమాంతరంగా ఎస్.వి. కృష్ణారెడ్డి కూడా కోటకు వరుసగా పాత్రలు ఇస్తూ వెళ్లారు.





రాజేంద్రుడు గజేంద్రుడు, శుభలగ్నం, మాయలోడు... ఇక వినోదం సినిమా కోట చుట్టూనే తిరుగుతూ వినోదాన్ని పంచింది.

'హోల్డర్‌లో దూరడం ముఖ్యం కాదు... స్విచ్ వేస్తే వెలగాలి'... అని కోట తరచూ చెప్పేమాట. అవకాశాల కోసం సినిమా ఇండస్ట్రీలో తిరిగేవారు తమలో ఎంత ప్రతిభ ఉందో గుర్తెరిగి ప్రయత్నించాలని అనేవారాయన. రికమండేషన్లు పాత్ర పట్టడానికి పనికివస్తాయిగాని కెమెరా ముందు రికమండేషన్లు పనిచేయవు. స్వయంగా వెలగాల్సిందే. ఆ వంకన చూస్తే మొదలు నుంచి తుదివరకు కోట స్విచ్ వేసిన ప్రతిసారి వెలుగుతూనే ఉన్నారు. ఒకో సందర్భంలో ఒకో పాత్ర... ఒకో మెరుపు. గాయం సినిమాలో రేవతి 'మీరేమంటారు?' అనడిగితే, 'ఖండిస్తున్నాం,' అంటాడు కోట.

చిన్న సీన్. పెద్ద హిట్. మనీ సినిమాలో శుభలేఖ ఇస్తే ఇచ్చినవాడి మీద జాలిపడుతూ 'కార్డ్ ప్రింటెడ్' అంటూ పలికించిన కామెడీ బ్యాచిలర్ పార్టీలలో నేటికీ వినపడుతూనే ఉంటుంది. సంతోషం సినిమాలో హింసరాజుగా ఒకటి రెండు సీన్లు... భలే. ఈ కోటే గణేశ్ సినిమాలో అత్యంత భయంకరమైన విలనీని ప్రదర్శించారు. కోట విలన్‌గా చేసిన పాత్రల్లో ఇది వేసినంత గట్టి ముద్ర మరొకటి వేయలేదు. జయమ్ము నిశ్చయమ్మురాలో 'ఎన్టీవోడు గద పిసుకుతుండు,' అని బ్రహ్మానందం ప్రాణం తీస్తాడు పటేల్ పాత్రలో ఉన్న కోట.

ఇక వంశీ శ్రీ కనక మహాలక్ష్మి డాన్స్‌ట్రూప్‌లో హీరోయిన్‌ని నాటకాలకు పంపమని నిర్మలమ్మను అడిగేందుకు కోట వెళ్లి లవకుశ సినిమాలోని పాట పాడటం, నిర్మలమ్మ చీపిరి తిరగేయడం మరో భాషలో మరో నటుడి మీద కుదరని కామెడీ. ఇలా నవ్వించిన కోట లిటిల్ సోల్జర్స్‌లో చాలా సీరియస్‌గా ఉండే మేజర్‌గా కనిపించడం, పిల్లలకు ధైర్యం ఇవ్వడం మరువగలమా? ఆ నలుగురు, ఫ్యామిలీ సర్కస్, 'నా ఎదవతనం ముందు నీ ఎదవతనం ఎంత,' అని కొడుకు శ్రీహరిని ఊరడించే తండ్రిగా బావగారూ... బాగున్నారా, అన్నయ్యలో సీనియర్ లారీ క్లీనర్‌గా 'చెబాష్ చెబాష్ చెబాష్' అనే మేనరిజమ్ కోటను పదేపదే గుర్తు చేసేవే. సడక్‌లో సదాశివ్ అద్భుతంగా చేసిన హిజ్రా పాత్రను రెండిళ్ల పూజారిలో కోట అంతే అద్భుతంగా చేయగలిగారు. కెరీర్ పీక్‌లో ఉండగా అలాంటి పాత్ర చేయడం రిస్క్. దానిని దాటారు కోట.

ఈ కోట శ్రీనివాసరావే కొడుకు మీద లోలోన ఎంతో ప్రేమ పెట్టుకుని పైకి కఠినంగా ఉండే తండ్రిగా ఆడవారి మాటలకు అర్థాలే వేరులేలో ఎంత బాగా నటించారు!

కోట అసలు సిసలు తెలుగు నటుడు. ఆయన ఇతర భాషల్లో హిట్ అయినా ఆయన ముఖం, మాట,

నటన, నడక అన్నీ తెలుగువే. అందుకే ఆయన పరాయి భాష నటుల మీద ఒకోసారి నిరసన చూపినా... లోకల్ టాలెంట్‌కు అవకాశాలు ఇవ్వాలని 2003 ప్రాంతంలో హైదరాబాద్‌లో నిరాహారదీక్షకు కూచున్నా తెలుగు మమకారమే కారణం. మండలాధీశుడు సినిమాలో నటించడం వల్ల చాలాకాలం ఆయన ఇండస్ట్రీలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే యాక్సిడెంట్‌లో కుమారుణ్ణి పోగొట్టుకుని పుట్టెడు దుఃఖం మూటగట్టుకున్నారు. వయసు, డయాబెటిస్ ఆయనను ఇంటికే పరిమితం చేశాయిగానీ ఆయన తన మాటను వెలిగిస్తూనే వెళ్లారు.

'శ్రీమతితో, షుగర్‌తో జాగ్రత్తగా ఉండాలి. శ్రీమతిని బాగా చూసుకోకపోతే ఆమె వెళ్లిపోతుంది. షుగర్‌ను బాగా చూసుకోకపోతే మనం వెళ్లిపోతాం,' అని జోక్ చేసేవారాయన.

రామ్‌గోపాల్ వర్మ, త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి అతి కొద్దిమంది దర్శకులు ఆయనలోని భిన్నమైన నటుణ్ణి వెలికి తీసే పాత్రలు ఇచ్చారు. కోట చాలా గొప్పగా చాలా పాత్రలు చేసినా ఆయనకు చాలెంజ్ విసిరే పాత్రలు ఇంకా దొరకాల్సింది. కోట వంటి ఆల్‌రౌండర్ నటుడు అరుదు. ఆ మేలిమి నటుడికి నివాళి.

అహ నా పెళ్లంటలో కోట న్యూస్‌పేపర్‌ను లుంగీలా కట్టుకోవడం, కోణ్ణి వేళాడగట్టి అదే చికెన్ కర్రీ





అని ఉత్తన్నం తినేయడం, వర్షం రాకపోయినా, గేదె ఎక్కువ పాలివ్వకపోయినా బ్రహ్మానందం జీతంలో కోత విధించడం... బ్రహ్మానందం కోటను చూసి 'వీడూ వీడి మొహమూనూ' అని తిట్టుకుంటూ ఉంటే, 'ఆ మొహాని కేమి మాకు నచ్చింది,' అని సాకారు ప్రేక్షకులు ముద్దుగా.

**ప్రజాసేవలోనూ...**

కోట శ్రీనివాసరావు నాటక, సినీ రంగాలకే పరిమితం కాలేదు. ప్రజాసేవలోనూ నిమగ్నమయ్యారు. 1999-2004లో విజయవాడ తూర్పు నియోజక వర్గం నుండి బీజేపీ తరఫున శాసనసభ్యుడిగా సేవలు అందించారు. ఐదు దశాబ్దాల సినీ జీవితంలో దాదాపు వెయ్యి చిత్రాలలో నటించిన కోట శ్రీనివాసరావును పద్మశ్రీ పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. అయితే తన అడుగుజాడలలో సాగుతూ చిత్రసీమలోకి నటుడిగా అడుగుపెట్టిన కుమారుడి దుర్మరణంతో కోట కొంత కృంగిపోయారు. ఆ తర్వాత నిదానంగా కోలుకుని సినిమాల్లో నటిస్తూ వచ్చారు. ఆరోగ్యం సహకరించక పోవడంతో కొంతకాలంగా నటనకు దూరంగా ఉన్నారు. ఆయనకు భార్య రుక్మిణి, ఆడపిల్లలు అవని, పల్లవి ఉన్నారు. కోట శ్రీనివాసరావు తమ్ముడు శంకరరావు కూడా నటుడే.

కోట శ్రీనివాసరావు మరణంతో తెలుగు చిత్రసీమ ఓ గొప్ప గుణచిత్ర నటుడిని కోల్పోయింది.

నివాళి...

# సహజమైన అందం... అరుదైన అభినయం...

# బి. సరోజాదేవి



*'శ్రీరామాంజనేయ యుద్ధం'లో సీత... ఆ కళ్లల్లో కరుణ*
*'శ్రీకృష్ణార్జున యుద్ధం'లో సుభద్ర... ఆ కళ్లల్లో ఆత్మవిశ్వాసం*
*పాత్రల్లోనేనా... పాటల్లోనూ ఆ కళ్లు ఎన్నో భావాలు పలికించాయి.*
*'చిటపట చినుకులు పడుతూ ఉంటే'.... ఆ కళ్లు వెచ్చని హాయిని కనబర్చాయి...*
*'గిల్లి కజ్జాలు తెచ్చుకునే అమ్మాయి'... ఆ కళ్లల్లో కవ్వింపు*
*ఇలా వెండితెరపై ఆమె కళ్లు జీవించాయి.*
*అందుకే తెలుగులో 'జగదేక నటి', మాతృభాష కన్నడంలో 'అభినయ సరస్వతి', తమిళంలో 'కన్నడత్తు పైంగిళి' (కన్నడ చిలుక).*
*బి. సరోజాదేవి కళ్లు ఇక విశ్రమించాయి...*
*అవి కనబర్చిన అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో జీవించే ఉంటాయి.*

ఒకప్పుడు తెలుగు, తమిళ, కన్నడ భాషలను ఏలిన అందాల కథానాయిక బి.సరోజాదేవి. మిగిలిన రెండు భాషలతో పోలిస్తే తెలుగులో తక్కువ సినిమాలే చేసినా తన ముద్దు ముద్దు మాటలతో, సౌందర్యంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు సరోజాదేవి. తెలుగులో ఎన్టీఆర్, ఏయన్నార్, తమిళంలో ఎమ్జీఆర్, శివాజీగణేశన్, కన్నడంలో రాజ్‌కుమార్... ఇలా మూడు భాషల్లో దిగ్గజ నటులతో నటించి ప్రేక్షకుల అభిమానం పొందారామె. ముఖ్యంగా 1955 నుంచి 84 వరకూ 29 ఏళ్ల పాటు వరుసగా 161 చిత్రాల్లో ప్రధాన పాత్రలు పోషించి చరిత్ర సృష్టించారు సరోజాదేవి. ఇవాళ షష్టిపూర్తి చేసుకున్న మగమహారాజులకు వాళ్ల యవ్వనకాలంలో ఆకట్టుకొని అలరించిన కథానాయిక సరోజాదేవి.

నటన అన్నా, సినిమాలు అన్నా ఆసక్తి లేని సరోజాదేవి నటిగా పరిచయం కావడం, గ్లామర్ కథానాయికగా పేరు తెచ్చుకోవడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. కానీ వాళ్ల నాన్నగారికి నాటకాలంటే ఇష్టం కావడంతో సరోజాదేవితో ఓ నాటకంలో బాలకృష్ణుని వేషం వేయించారు. చక్కగా అలంకరించుకుని ముద్దు ముద్దు మాటలతో సరోజాదేవి అందరినీ ఆకట్టుకున్నారు. ఒకసారి స్కూల్ వార్షికోత్సవంలో 'ఏ జిందగీ...' అని పాడుతూ అభినయించడం ప్రేక్షకుల్లో ఉన్న హొన్నప్ప భాగవతార్‌కు నచ్చింది. ఆయన ఆ సమయంలో (1955)లో మహాకవి కాళిదాస చిత్రం తీసే సన్నాహాల్లో ఉన్నారు. అందులో కథానాయిక విద్యాధరి పాత్ర సరోజాదేవితో వేయించాలని నిర్ణయించుకున్నారు. సరోజకు ఇష్టం లేకపోయినా తల్లి

తండ్రుల బలవంతం మీదే తన 13వ ఏట ఆ చిత్రంలో నటించారు. ఆ తర్వాత వరుసగా సినిమాల్లో అవకాశాలు రావడంతో సరోజ కూడా నటనపట్ల ఆసక్తి పెంచుకున్నారు.

## ఆ పదేళ్లు ఏలేశారు

ఎన్టీఆర్ నటించి, నిర్మించిన పాండురంగ మహాత్మ్యం చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఎన్టీఆర్ సరసన ఎక్కువ చిత్రాల్లో నటించి పేరు తెచ్చుకున్నారు. అలాగే ఏయన్నార్ సరసన ఐదు చిత్రాల్లో నటించారు. ఎన్టీఆర్, ఏయన్నార్ కలిసి నటించిన శ్రీకృష్ణార్జున యుద్ధంలో నటించే అవకాశం ఆవిడకు వచ్చింది. ఆ సినిమాలో ఎన్టీఆర్‌కు సోదరిగా నటించి 'చిన్నన్నయ్యా' అని ముద్దుముద్దుగా పిలవడం ఆ రోజుల్లో ఆడపిల్లలకు పెద్ద క్రేజ్. సరోజాదేవి కెరీర్‌లో మరపురాని కాలం అరవయ్యవ దశాబ్దం. ఆ పదేళ్ల కాలంలో దక్షిణాదిన మకుటం లేని మహారాణిలా వెలిగారు. ఆ రోజుల్లో ఆమెను ఆంధ్రుల అందాలతార అని, 'ఆంధ్రా క్లియోపాత్ర' అని పిలిచేవారు. ఆ సమయంలో దక్షిణాదిలో ఆవిడ హయ్యెస్ట్ పెయిడ్ హీరోయిన్ కూడా. తదనంతర కాలంలో ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్, ఎమ్జీఆర్, జయలలితతో సరోజాదేవి కలిసి నటించడం ఒక విశేషం. హీరోయిన్‌గా అవకాశాలు తగ్గిన తర్వాత హీరో కృష్ణ నిర్మించిన పండంటి కాపురం చిత్రంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆవిడ కొనసాగారు. హీరో కృష్ణంరాజు నిర్మించిన యమధర్మరాజు చిత్రంలోనూ సరోజాదేవి కీలకపాత్ర పోషించారు.

## బిజీగా ఉన్నప్పుడే వివాహం

1955లో నటిగా పరిచయమై, పదేళ్లు బిజీ బిజీగా సినిమాలు చేస్తున్న సమయంలో సరోజాదేవికి ఇంజినీర్ శ్రీహర్షతో 1967లో పెళ్లయింది. పెళ్లయ్యాక సినిమాలు చేయాలా? వద్దా? అనే మీమాంసలో పడ్డారట సరోజ. అయితే భర్త శ్రీహర్ష ప్రోత్సాహంతో సినిమాల్లో కొనసాగారు సరోజ. సరోజాదేవికి ఇద్దరు కూతుళ్లు (ఇందిర, భువనేశ్వరి), ఒక కుమారుడు (గౌతమ్ రామచంద్రన్). కాగా భువనేశ్వరి అనారోగ్యంతో కన్నుమూయడం సరోజాదేవికి ఓ షాక్. అలాగే 1986లో ఆమె భర్త కూడా చనిపోయారు. 'నా అనుకున్నవాళ్లు నా కళ్ల ముందే దూరం కావడం నాకు బాధగా అనిపించింది' అంటూ ఆమె కంట తడిపెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయి. కుమార్తె భువనేశ్వరి పేరిట అవార్డు ప్రవేశపెట్టి, సాహిత్యరంగంలో ప్రతిభావంతులకు అందజేస్తూ వచ్చారు.

## అభినయ సరస్వతి

తమిళ సినీ ప్రేక్షకుల హృదయాల్లో 'అభినయ సరస్వతి'గా చెరగని ముద్ర వేసుకున్న బి. సరోజాదేవి కోలీవుడ్‌లోనూ అగ్రనటిగా కొనసాగారు. ఎంజీ రామచంద్రన్, నడిగర్ తిలగం శివాజీగణేశన్‌లతో కలిసి అత్యధిక చిత్రాల్లో నటించారు. ఎంజీఆర్‌తో 26 చిత్రాలు, శివాజీగణేశన్‌తో 22 చిత్రాల్లో నటించిన సరోజాదేవి ఆ తర్వాత జెమినీగణేశన్, ఎస్ఎస్ రాజేంద్రన్, ముత్తురామన్, ఏవీఎం రాజన్, రవిచంద్రన్ వంటి ప్రముఖ నటులతో అనేక చిత్రాల్లో నటించారు. ఎంజీఆర్‌తో కలిసి ఆమె నటించిన చివరి చిత్రం అరస కట్టలై (1967). 1960-70 దశకంలో పద్మిని, సావిత్రి, సరోజాదేవి అగ్రహీరోయిన్లుగా కొనసాగారు. సరోజాదేవి నటించిన తన వందో చిత్రం పెణ్ ఎండ్రాన్ పెణ్ తమిళంలో రూపుదిద్దు





కోవడం గమనార్హం. తమిళంలో ఆమె చివరిసారిగా 2009లో వచ్చిన ఆదవన్ అనే చిత్రంలో నటించారు. ఈ చిత్రంలో సూర్య–నయనతార జంటగా నటించారు..

**పదవులు... పురస్కారాలు**

బి. సరోజాదేవిని కేంద్ర ప్రభుత్వం 1969లో





పద్మశ్రీ పురస్కారం, 1992లో పద్మభూషణ్ పుర స్కారంతో సత్కరించింది. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాల నుంచి నాలుగుసార్లు ఉత్తమ నటిగా అవార్డులు అందు కొన్నారు సరోజాదేవి. 1989లో కర్ణాటక ప్రభుత్వం నుంచి రాజ్యోత్సవ అవార్డు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ అవార్డ్‌తో, తమిళనాడు ప్రభుత్వం ఎమ్జీఆర్ అవార్డ్‌తో ఆవిడను సత్కరించాయి. 1989లో కేంద్ర ప్రభుత్వం ఇందిరాగాంధీ జాతీయ సమైక్యతా



అవార్డ్‌తో గౌరవించింది. బెంగళూరు యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది.

ఇక సరోజాదేవిని వరించిన పదవుల విషయానికి వస్తే... 1981లో కర్ణాటక చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కంఠీరవ స్టూడియోకు ఛైర్మన్‌గా ఆవిడ వ్యవహరించారు. అప్పట్లో ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ మాండ్యా లోక్‌సభ స్థానానికి పార్టీ టికెట్ ఇస్తామని ఆఫర్ చేసినా, రెండు పడవల ప్రయాణం తనకు ఇష్టంలేదని సున్నితంగా తిరస్కరించారు సరోజాదేవి.

ఆవిడకంటే అందగత్తెలు, గ్లామర్ నటీమణులు ఎవరూ లేరా అంటే... ఉండొచ్చు కానీ ఓ తరంవారి హృదయాల్లో రోజూ దీపం వెలిగించిన ఘనత మాత్రం కచ్చితంగా సరోజాదేవిదే! ఆవిడ చిలుక పలుకులు, కన్నులు తిప్పే తీరు ఇప్పటికీ వెంటాడుతునే ఉంటాయి.

### ఆ ఇద్దరితో వాన పాట

ఎన్టీఆర్, ఏయన్నార్ నటించిన చిత్రాల్లో వాన పాటల్లో మురిపించిన తారగా సరోజాదేవి నిలిచారు. ఆత్మబలం (1964)లోని 'చిటపట చినుకులు పడుతూ ఉంటే...' పాటలో ఏయన్నార్‌కు జోడీగా నటించిన సరోజాదేవి తన అందంతో ప్రేక్షకులను కట్టి పడేశారు. ఆ తర్వాత ఎన్టీఆర్ నటించిన భాగ్యచక్రం (1968)లో 'వాన కాదు వాన కాదు... వరదా రాజా...' పాటలోనూ సరోజాదేవి అందం ప్రేక్షకులకు బంధాలు వేసింది. 'చిటపట చినుకులు' పాట చిత్రీకరించే సమయానికి సరోజాదేవికి 104 డిగ్రీల జ్వరం. అంత జ్వరంలోనూ ఆవిడ ఆ పాట చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ పాటలో సరోజాదేవి వర్షంలో పెద్దగా తడవకుండా ఓ పెద్ద కర్చీఫ్ తలకు చుట్టారు. సినిమా విడుదలయ్యాక అలా కర్చీఫ్‌ను తలకు చుట్టుకోవడం ఓ ఫ్యాషన్‌గా భావించి ఆ రోజుల్లో చాలామంది యువతులు ఫాలో కావడం విశేషం.

### చివరి కోరిక అదే

ఇప్పటివరకూ సరోజకు రీప్లేస్‌మెంట్‌గా మరో తార రాలేదు... భవిష్యత్తులోనూ రాకపోవచ్చు. అయితే ఆ కళ్లు కొన్నేళ్లపాటు చూస్తుంటాయి. ఎందుకంటే మరణించిన తర్వాత నేత్రదానం చేయాలన్నది సరోజ చివరి కోరిక. కుటుంబ సభ్యులు ఆ కోరికను నెరవేర్చారు. ఇక... నటిగా ఆ కళ్లు ప్రేక్షకుల హృదయాల్లో జీవించే ఉంటాయి.

బి. సరోజాదేవిగారికి తానా నివాళులు అర్పిస్తోంది.

# మళ్లీ పోయూశిన జ్ఞాపకాలు



# అఘోరకం తన్మయిత్వం



రోజూ పొద్దుటపూట రావులపాలెంలో వున్న ఆ సీఆర్సీ క్లబ్బులో షటిల్ ఆడ్డానికొచ్చే నిర్మల వాళ్ల ఊరు, ఆ క్లబ్బు వెనకాలే వున్న ఎదురేశ్వరం.

ఆ క్లబ్బుకి రావాలంటే దాన్ని ఆన్చి వున్న ఓల్డేజ్ హోమ్ దాటాలి. ఆవేళ పొద్దుట కూడా అది దాటుకుని నడుచుకుంటా వస్తున్న నిర్మలకి, "ఇదిగో అమ్మాయ్," అన్న పిలుపు వినబడింది.

తన్ని కాదులే అనుకుంటా నడుస్తుంటే, "ఇదిగో అమ్మాయ్ నిర్మలా," అంటా మళ్లీ పిలవడంతో ఠక్కున ఆగి వెనక్కి తిరిగి చూసింది.

ఆ ఓల్డేజ్ హోమ్ గేట్లోంచి నవ్వుతా తన దగ్గరకొచ్చి నిలబడ్డ ఆ ముసలావిడకి డెబ్భయ్యేళ్లుంటాయి. వయసులో వున్నప్పుడు చాలా అందగత్తె అయిన ఆ మనిషి నలిగిన పండులాగుంది.

"నన్నేనా పిల్చిందీ?" అంది నిర్మల.

"నిన్నే... రెండ్రోజుల్నుంచి రావడం లేదేంటి నిర్మలా?"

షాకయిపోయిన నిర్మల, "నా పేరు నిర్మలని మీకెలా తెల్సు... అసలు నేను రావడం లేదన్న సంగతెలా తెలుసు?" అంది.

"ఇంకా చాలా తెలుసు... కాకినాడలో ఎమ్మే చదివిన నీ భర్త కృష్ణమోహనని తెలుసు. అతనికి బ్రాందీ షాపులూ విక్టరీ సూపర్‌బజార్లో షేర్లున్న సంగతీ తెలుసు," అంటా ఆవిడ చెపుతుంటే మూర్ఛొచ్చి పడిపోవాల్సిందల్లా నిలదొక్కుకునాగి, "ఇవన్నీ మీకెలా తెల్సు?" అంది.

"నాకు తెల్సున్నవాళ్లు చెబితేనీ..."

"అసలు మీరెవరు?"

"నా పేరు సీతామాలక్ష్మి. కోనసీమలో వున్న శంకర గుప్తం మా వూరు."

"శంకరగుప్తం పేరు ఎక్కడో విన్నానే," అంది నిర్మల.

"మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు పుట్టిన ఊరు."

"అలాగా!... నా గురించి చాలా వివరాలు తెల్సు కున్నారు గదా, నాతో మీకు పనేంటి మామ్మగారూ?" అన్న ఆ నిర్మల భుజంమీద చాలా మృదువుగా చెయ్యేసినా సీతామాలక్ష్మిగారు, "చాలా వుంది... నేనిక్కడ నిలబడి వుంటాను... నువ్వా క్లబ్బులోకెళ్లి ఆడేసిరా," అంది.

'అసలు నాతో పనేంటా ముసలావిడకి,' అను కుంటా చాలా ఇదయిపోతున్న నిర్మల సరిగా ఆడలేక మధ్యలో ఆపేసి బయల్దేరింది.

"రా," అంటా చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళు తుంటే రకరకాల ముసలోళ్లు నిర్మలనే చూస్తున్నారు. కొందరైతే, "మీ బంధువుల పిల్లా?" అంటా అడుగు తున్నారు. ఎవరికీ ఏ సమాధానం చెప్పకుండా ఫస్ట్‌ఫ్లోర్లో వున్న తన గదిలోకి తీసుకెళ్లిందా సీతామాలక్ష్మిగారు.

ఆ డెబ్భయ్యేళ్ల ముసలావిడ గదిలాగాకుండా ఇరవయ్యేళ్లమ్మాయి గదిలాగుందా డబుల్ బెడ్‌రూము లోపలి అలంకరణ. తలుపు వెనకాల మేకుకి స్లీవ్‌లెస్ శిల్క్‌నైటీ వేలాడ్తా కనిపించింది. గోడమూల నల్లటి హాఫ్ షూసున్నాయి. మోడ్రన్ లెదర్ బేగ్ మేకుకి తగిలించుంది. కిటికీ మూల తంబురా ఇంకో మూల కనకమేడల రాసిన మహామాయ, భయంకర్ జగజ్జాణ భాగాలు సర్ది వున్నాయి. ఇలా వింత వింత గమ్మత్తయిన అలంకరణతో వున్న గదంతా కలతిరిగి చూస్తున్న నిర్మల, చీకట్లో ఒక మూలున్న ఆ ఫొటోని చూస్తా వుండిపోయింది. తలకి రంగేసుకుని చాలా అందంగా అలంకరించుకుని తీయించుకున్న సిపియాటోన్ ఫొటో. దాన్నే చూస్తా వుండి పోయిన నిర్మలతో, "ఈ రావులపాలెం సతీష్ స్టూడియోలో తీయించుకున్నాను. ఏం బాగోలేదా?" అంది.

"చాలాబాగుంది... ఔనూ ఈ గదిలో ఎవరెవ రుంటారు?" అంది నిర్మల.

"నేనొక్కదాన్నే," అందా సీతామాలక్ష్మిగారు.

"మరీ రెండో మంచమ్మీదెవరు పడుకుంటారు?"

"ఎవరూ పడుకోరు. పనుండి ఈ డబుల్ బెడ్ రూమ్‌కి అద్దె కడ్తున్నాను," అనేటప్పటికి అదోలాగయి పోయినా నిర్మలకి బాగా దగ్గరగా వచ్చి, "చిత్రంగా వుంది కదూ? నా కథ చెబితే ఇంకా చిత్రంగా ఇదవుతావు. అది నీకు చెప్పడానికే నీ చరిత్రంతా తెల్సుకుని, నీమీద నమ్మకం కుదిరేకా ఇవ్వేళ పిల్చేను... మరెప్పుడు వింటావు? విన్నాకా నీ విలువైన సలహాలు కావాలి. మరెప్పుడు చెబుతావు?"

"కొంచెం టైము చూసుకుని వస్తానుగానీ నాకే ఎందుకు చెప్పాలనుకుంటున్నారు మీ కథ?"

"విని నాకు సలహా చెప్పడానికి అన్నివిధాలా నువ్వే అర్హురాలివి. ఈ నిర్ణయం తీసుకోడానికి నెలరోజులు పట్టింది."

"అందుకే నా హిస్టరీ అంతా కలెక్ట్ చేసేరు గదా?"

ఔనన్నట్టు తలూపుతా నవ్విందా సీతామాలక్ష్మిగారు.

నవ్వుతా వెళ్లిపోయినా నిర్మల ఆ సోమవారం పొద్దుట పనిగట్టుకునొచ్చి, "మరి చెప్పండి," అంది.

గది తలుపులన్నీ వేసేసిన సీతామాలక్ష్మిగారు లైటేసి తన ముందు కూర్చుని మరి చెప్పడం మొదలెట్టింది.

*

వశిష్ట గోదావరి (రక్తతుల్య) పాయని జేర్చి వున్న వాళ్ల శంకరగుప్తం నడివీధిలో మహావృక్షాల్లా గుండె నిద్ర గన్నేరు చెట్ల వరసకి అవతలుందా జలసూత్రం శివానంద మూర్తిగారిల్లు.

నర్సాపురం టైలర్ స్కూల్లో టెన్త్ క్లాసు చదువుతో పాటు సన్నిధిరాజు సుందరమ్మగారి దగ్గర కర్ణాటక సంగీతం కూడా నేర్చుకునొచ్చిన వాళ్ల పెద్దమ్మాయి సీతామాలక్ష్మిది అందరిలాంటి మనస్తత్వం, అందరిలాంటి అభిరుచీ కాదు. అసలుకొస్తే నలుగురిలో ఏమాత్రం చేర్చ కూడదా మనిషిని. ఏ కొందరికో ఇదో పిచ్చిమాలోకం అనిపించొచ్చుగానీ చాలామందికి అందరితో పోల్చదగ్గ మనిషికాదీ సీతామాలక్ష్మి అనిపిస్తుంది.

ఆవేళ పొద్దున్న పదిగంటల తర్వాత వాళ్లింటి హాల్లో పరిచున్న తివాచీమీద కూర్చుని తంబుర మీటుతా, 'రాదారిలో పడవ జాజిపూలో, గోదారిదాటింది జాజి పూలో...' అంటా శుద్ధధన్యాసిలో పాడ్తుంటే వీధిలోం చెళ్తున్న జనాలు ఆగిపోయి వింటా, 'ఇదేంటిదీ జాన పదాన్ని కర్ణాటిక్ రాగంలో పాడ్తుందీ పిల్ల,' అనుకుంటు న్నారు. కాసేపయ్యేకా శంకరాచార్య విరచిత సౌందర్య లహరిలో విభక్త త్రైవర్ణ్యం 'వ్యతికవిత వీరారాజతనయా...' అనే యాభైమూడో శ్లోకాన్ని జానపదబాణీలో పాడ్తుంటే మతులు పోగొట్టుకుంటా వింటున్నారంతా.

అలా ప్రతిరోజూ ఆ సీతామాలక్ష్మి చేస్తున్న సంగీత సాధనని ఆ వీధిలో వచ్చేపోయేవాళ్లు ఆగి వింటుంటే, ఎక్కడ్నించో వచ్చిన ఆ గూడు ఎడ్లబండి, ఆ ఇంటికి కాస్త దూరంలో ఆగిపోతుంది. అందులో కూర్చున్న నల్లటి ఆ గిరజాల జుట్టు మనిషి ఆ సాధన పూర్తయ్యేదాకా వినడమే గాకుండా ఆ సీతామాలక్ష్మిని చూసిగానీ కదలడంలేదు.

*

చాలా అందగాడైన కేశనపల్లి బ్రాహ్మణ జమీందారు గారబ్బాయి వల్లూరి మోహనకృష్ణేశ్వర్రావు చాలా గొప్పగా పాడతాడు. నర్సాపురంలో తనతోపాటే సంగీతం నేర్చు కున్న ఈ సీతామాలక్ష్మిని మాగొప్పగా ప్రేమిస్తా దగ్గరకెళితే ఛీ పొమ్మంది.



'తను మహా అందగత్తె. నిజమే... తనకి నేను సరి పోనుసరే. నాకంటే అందగాడ్ని ఎవర్ని ఎంచుకుంటుందో చూద్దాం,' అనా కృష్ణేశ్వర్రావు ఎదురు చూస్తున్నాడు.

రోజూ తన సంగీతం వినడానికొస్తున్న ఆ జుల పాల జుట్టు, ఆ నల్లటోడి పేరు వత్సవాయి బుజ్జిరాజు. వాళ్లూరైన ఎదుర్లంక అవతల ఐ.పోలవరంనించి ఈ శంకరగుప్తం పక్కనే వున్న పడమటిపాలెంలో బంధువులింటికొచ్చినా మనిషిని ఇష్టపడ్డం మొదలెట్టింది.

ఆవేళ పొద్దుట కరవాక రేవులో పడవెక్కిన ఇద్దరూ అవతల ఒడ్డునున్న ఓడలరేవు (ఆ ఊరి పేరు) వెళుతున్నప్పుడు ఆ బుజ్జిరాజుతో చెప్పేసింది. 'నువ్వంటే నాకు చాలా ఇష్టం,' అని.

ఆ మాటకి తేగతొక్కలాగుండే బుజ్జిరాజు, 'నిజమా!!!' అంటా ఐసుగెడ్డయిపోయి ఆ తర్వాత సీతామాలక్ష్మి నెగేసుకుపోయి అప్పనపల్లి గుళ్లో పెళ్లి చేసేసుకుని గోదారవతల కోటిపల్లికీ సుందరపల్లికీ మధ్యనున్న ఆ చీకటి కొబ్బరితోటలో కాపురం పెట్టేసేడు.

ఆ సన్నటి గెడకర్రలాంటి బుజ్జిరాజుని ప్రాణంలో ప్రాణంలాగ ప్రేమిస్తా ఉల్లిపాయ కూడా కలవని శాఖాహారం తినే ఆ సీతామాలక్ష్మి అతనికోసం అన్నీ తినేస్తుంది. అన్ని వంటలూ నేర్చేసుకుని వండి పెట్టేస్తుంది. ఎక్కడెక్కడో తిరిగి ఏ అర్ధరాత్రప్పుడో వచ్చి అరుస్తుంటే నవ్వుతా తలుపు తీసే ఆ మనిషి అతనిమీద విసురుకున్నదీ కసురుకున్నదీ లేదుగాక లేదు. ఆ మనిషికోసం తంబుర తీసుకుని గానం చేస్తుందా గులాబీ రంగుల రారాణి.

*

ఆ బ్రాహ్మల అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్టు వాళ్లింట్లో చెప్పకుండా జాగ్రత్తపడ్డ బుజ్జిరాజు రోజిడిచి రోజు వాళ్ల ఎదుర్లంకనించి ముక్తేశ్వరం వచ్చి, అక్కడ్నించి ఫంట్ మీద కోటిపల్లి రేవులోకొచ్చేకా ఆ ఏటి గట్టమ్మటే జట్కాబండిలో ఈ సుందరపల్లి కొబ్బరితోటలో కొస్తున్నాడు.

ఏడాది గడిచింది. తన పోలికలున్న అందమైన కొడుకుని కంది సీతామాలక్ష్మి.

ఈ బుజ్జిరాజు గురించి ఏమీ తెలీని వాళ్లింట్లో వాళ్లు, 'ఎన్నాళ్లిలాగ, పెళ్లి చేసుకోవా మరీ?' అంటా ఊళ్లో సంబంధమే చూస్తే, 'సరే,' అన్నాడు.

ముహూర్తాలు కూడా పెట్టేసేకా పెళ్లిబట్టలయ్యా కొనేస్తుంటే ఆవేళ భార్య దగ్గరకొచ్చి తన్ని ఒళ్లోకి తీసుకుని, "మావాళ్లు నాకు పెళ్లంటున్నారు. నువ్వు సరే అంటేనే చేసుకుంటాను ఏమంటావు?" అన్నాడు.

చాలాసేపు ఆలోచించినా సీతామాలక్ష్మి, "మీరంటే నాకు ప్రాణం..." అంది.

"నేను మీకు ఏ నొప్పి కలగజెయ్యననీ మిమ్మల్నే ఇబ్బంది పెట్టననీ మీకు తెల్సుగదా?" అంది.

"నాకు తెలుసు, నాకోసం నువ్వు ప్రాణమైనా ఇస్తావని... నేనిది చేస్తానంటున్నది మావాళ్ల కోసం. బంగారంలాంటి నువ్వుండగా నాకింకో ఆడమనిషితో పనేంటి చెప్పు?" అన్నాడు.

"పాపం వాళ్లని నొప్పించకుండా ఆ పని చెయ్యండయితే," అన్నాకా ఉరుకులు పరుగుల మీద వాళ్లూరెళ్లిపోయి వాళ్ల రాజులమ్మాయిని చాలా యిష్టంగా పెళ్లి చేసేసుకుని అప్పుడప్పుడూ మాత్రం వస్తున్నాడీ సుందరపల్లి తోటలోకి.

*

ఆ రాత్రి ఒక కుర్రగుంపొచ్చి నానా అల్లరీ చేసేటప్పటికి ఆ చంటిబిడ్డతోపాటు రాత్రికి రాత్రి కోటిపల్లి రేవులో కొచ్చేసినా సీతామాలక్ష్మి పడవలో ముక్తేశ్వరం రేవులో దిగి అక్కడ్నించి నానా అవస్థలు పడతా మర్నాడు రాత్రికల్లా శంకరగుప్తంలో పుట్టింటికొచ్చి పడింది.

తనిలా లేచిపోడం వల్ల ఆ శివానందమూర్తిగారి కుటుంబానికి ఇంతకుముందెప్పుడూ లేనంత చెడ్డ పేరొచ్చేసింది.

ఆ రాత్రి ఇంట్లో అంతా నిద్రపోయేకా భార్యతో పాటు పెరట్లోకొచ్చిన శివానందమూర్తి, "మరైతే ఏం చేద్దాం?" అన్నారు.

"అదిగానీ ఇంట్లో వుంటే మిగతా ఆడపిల్లలకి పెళ్లిళ్లు అవ్వవు," అందా భార్య బుల్లిమాణిక్యంగారు.

"నేనూ అదే అనుకుంటున్నాను."

"దీని గురించి చిన్నప్పట్నుంచీ తెల్సు మనకి. ఎవరి మాటా వినదు. తనేం అనుకుంటే అదే చేస్తుంది. అలాగే బతుకుతుంది."

"అవును."

"వెళ్లి ఆ మనిషినడుగుదామంటే ఆ చేసుకున్న వాడెవరో... ఏ కులంవాడో... ఏ వూరివాడో అడుగుతుంటే తెలీదు అని మాత్రం అంటుంది తప్ప ఇంకే సమాధానం చెప్పడంలేదు."

"నువ్వు చెప్పినవన్నీ నిజం బుల్లీ! ఇప్పుడేం చేద్దామో చెప్పు?"

"ఎలాగోలా బతుకుద్ది. దాని వాటా ఆస్తి దానికిచ్చేసి ఇంట్లోంచి పంపిచెయ్యడమే మనం చెయ్యాల్సిన పని?"

"ఒంటరి ఆడపిల్ల బుల్లీ?"

"ఎలాగైనా బతగ్గలదది."

"అంతేనంటావా?"

"అది తన బిడ్డతో ఇంట్లో అడుగెట్టిన రోజునించీ ఆలోచిస్తా చివరికనుకున్న మాటండీ ఇది... ఇప్పటికిప్పుడు అనేసుకున్నదిగాదు."

"అలాగే చేద్దామైతే."

"ఇంకోదారి తొయ్యడం లేదండీ నాకు."

"పొద్దుటే తన్ని అడిగి చూద్దామా ఏమంటుందో?"

"అడుగుదాం."

*

రాజమండ్రి జెండా పంజారోడ్డులో వున్న ఆ సుందరావుగారింట్లోకి అద్దెకి దిగిన సీతామాలక్ష్మి... మీ భర్తెక్కడంటే రంగూనెళ్లేడంటా ఏవేవో కల్పించి చెప్పి ఆ కొడుకుని పెంచి పెద్ద చేస్తుంటే మధ్యలో ఏనాడూ తనని చూడ్డానికి రాలేదా భర్త బుజ్జిరాజు. కానీ అతనిమీద వల్లమాలిన ప్రేమా, నమ్మకం వున్న ఆ సీతామాలక్ష్మి, 'ఆ కొత్తగా పెళ్లి చేసుకున్నావిడతో ఏ రకం అవస్థలు పడున్నాడో ఏమో,' అని సర్దేసుకుంటా కొడుకుని పెంచుకునే యావలో పడిపోయింది. చాలా ఏళ్లు గడిచిపోయినియ్యి.

పెద్దోడైపోయిన సీతామాలక్ష్మి కొడుకు 'బుజ్జినాన్న' ఉద్యోగం పనిమీద అమెరికా వెళ్లి చాలా తక్కువ టైములోనే సెటిలైపోయేకా ఫోన్‌చేసి, "ఇప్పుడు డాక్టర్లూ ఇంకా అన్ని సౌకర్యాలూ ఉన్న ఓల్డేజి హోములు చాలా వచ్చేసినియ్యి. నెట్‌లో చూసేను.



ఎదురేశ్వరం దాటేకా దారిలో ఓ తాటాకిల్లు

"రావులపాలెంలో సీఆర్సీ వాళ్ల ఓల్డేజ్ హోమ్ చాలా బాగుంది. నెలకి అద్దె ఎంతైనా పర్లేదు, నేను పంపిస్తాను. అందులో జాయినైపో," అన్నాడు.

అయిపోయినా తల్లి, "అంతా నా వయసువాళ్లే ఇక్కడ. వీళ్లలో చాలామంది పిల్లలు నీలా అమెరికాలోనూ అదీ వుంటున్నారు. చాలా సౌకర్యాలతో చాలా బాగుంది నాన్నా ఇక్కడ," అంది.

"నువ్వు బాగుండటమే నాక్కావాలమ్మా," అంటూ ఫోన్ డిస్కనెక్ట్ చేసేడు ఆ బుజ్జినాన్న.

*

ఆ శనిత్రయోదశి రోజు తెల్లవారుఝామున మంద పల్లి శనీశ్వరుడి గుడికెళ్లిన సీతామాలక్ష్మి ఆ రావులపాలెం బస్టాండ్‌లో దిగుతున్నప్పుడు, "సీతా," అన్న పిలుపు వినబడింది.

ఠక్కున ఆగిన సీతామాలక్ష్మి వెనక్కి తిరిగి చూసింది. బాగా వడిలిపోయి, వాలిపోయిన ముసలోడు.

అలా తన్ని పిల్చేది ఆ మనిషొక్కడే.

దగ్గరకెళ్లింది ఆత్రంగా.

"బాగున్నావా సీతా?" అంటూ చాలా ఇదిగా పలక రించినా బుజ్జిరాజు, భార్య చనిపోయిందనీ పుట్టిన ముగ్గురు మగపిల్లలూ పెద్దాళ్లైపోయి, పెళ్లిళ్లవ్వడం, కోడళ్లు రావడం కూడా జరిగిపోయిందనీ చెప్పేడు.

ఆ బస్టాండ్లో ఒక మూలకెళ్లి కూర్చుని చాలా మాటాడుకున్నాకా, "అమెరికా వెళ్లిపోయిన మన అబ్బాయి కొనిచ్చేడీ ఫోను," అంటూ నెంబరిచ్చింది.

పదిరోజుల తర్వాత ఫోన్ చేసినా బుజ్జిరాజు, "వచ్చెయ్యకూడదూ ఇక్కడికి?" అన్నాడు.

"నేనా?" అంది.

"అవును నువ్వే... అయితే మన కథ పిల్లలకి తెలీదు గాబట్టి నిన్ను వంటమనిషి అని పరిచయం చేస్తాను. రాత్రి అంతా పడుకున్నాకా నా గదిలోకొచ్చేద్దూగాని," అన్నాడు.

"బుజ్జినాన్నతో మాటాడి చెపుతాను," అంది.

"బుజ్జినాన్న ఎవరు?"

"మన అబ్బాయి. మీ పేరు కలిసేలాగ పెట్టు కున్నాను."

"సరే అయితే," అంటా డిస్కనెక్ట్ చేసినా బుజ్జిరాజు పదిరోజుల తర్వాత ఫోన్ చేసి, "ఏవన్నాడు బుజ్జినాన్న?" అన్నాడు.

"మా ఓల్డేజ్ హోమ్‌లో చాలామంది భార్యాభర్తలు కూడా వున్నారు. మిమ్మల్నే ఇక్కడికి రమ్మంటున్నాడు.





ఇప్పుడున్న రూము ఖాళీచేసి మనకోసం డబుల్ రూమ్ తీసేసుకున్నాను. ఎప్పుడు బయల్దేరొస్తారు మరి?" అంది.

"ఆలోచిస్తాను," అంటా ఫోన్ కట్ చేసేడా బుజ్జి రాజు.

*

తన కథ మొత్తం ఆ నిర్మలకి చెప్పడం పూర్తిచేసిన సీతామాలక్ష్మి, "నువ్వయితే సబబుగా చెపుతావని ఇక్కడ కనిపించిన చాలామంది జనాల్లోంచి నిన్ను ఏరుకున్నా నమ్మా. చెప్పు, ఏం చెయ్యమంటావు?" అంది.

ఏం చెప్పని నిర్మల ఆలోచిస్తుంది.

"చెప్పు నిర్మలా?"

అదోరకం మనస్తత్వంగల సీతామాలక్ష్మిగారు, ఆనాటినించీ అతన్నే నమ్ముకుంటా వస్తా అదోరకం తన్మయత్వంలో పడిపోయింది. ఏం చెప్పాలీ మనిషికి?

"ఏం మాటాడను? నా మాట వింటారా? నేను చెప్పింది విని నన్ను ఫాలో అవుతారా?"

"నీకు తెలీకుండా కొన్ని నెలలుగా నిన్ను ఫాలో అవుతున్నది నీ మాట వినడం కోసమే గదా నిర్మలా?"

"అయితే వినండి... మీరు దేవుళ్లా నమ్మి ప్రాణంలో ప్రాణంలా చూసుకుంటున్న బుజ్జిరాజు అసలు మనిషి కాదు.అతనో అవకాశవాది. అసలుకొస్తే ఒక దుర్మార్గుడతను. మీకు అన్యాయం చేసిన పచ్చి దుర్మార్గుడతను. మీ ఫోన్లోంచి అతని నెంబర్ తీసెయ్యండి. పొరపాటున ఇక్కడికొస్తే మనుషుల్తో గెంటించెయ్యండి," అంటా చాలా ఆవేశంగా మాటాడ్తుంటే అంతకంటే పరమావేశంగా లేచినా సీతామాలక్ష్మి,

"వెంటనే బయటికి పోవే..." అంటా అరిచిన ఆ అరుపు ఆ ఓల్డేజ్ హోమంతా మారుమోగింది. ❀






# నిజం

* మోదుగు శ్రీసుధ



ఇంకో ఇరవైరోజుల్లో ఇండియాకి వెళ్లాడానికి అన్నీ ప్లాన్ చేసుకున్నా. వాసు కూడా నాతో వస్తానని చెప్పాడు.

ఈలోగా న్యూస్, మా అపార్టైమెంట్‌లో ఉండే మార్టిన్‌ను ఎవరో షూట్ చేసారని.

ఎంక్వైరీ కోసం పిలిచారు. వెళ్లి పోలీస్‌స్టేషన్‌లో కూర్చున్నా. వాళ్లు నాతో చాలా మర్యాదగా మాట్లాడుతున్నారు. బహుశా నేను ఇండియన్ అని కావచ్చు, లేక అమ్మాయినని అయినా కావచ్చు.

లేడీ కాప్ అడగడం మొదలుపెట్టింది.

"మీకు మార్టిన్ తెలుసా?"

'తెలుసా?' అంటే శుక్రవారం నాడు పెద్ద శబ్దాలతో వినబడే మ్యూజిక్ వల్లో, నిర్లక్ష్యంగా కార్ డ్రైవ్ చేసే పద్ధతివల్లో, చిన్న చిన్న బట్టలేసుకునే రకరకాల కొత్త అమ్మాయిలు అప్పుడప్పుడు కారిడార్‌లో కనిపించడం వల్లో, వాచ్‌మెన్ పీటర్‌వల్లో అతడు నాకు తెలుసు అని అనిపించేది.

అవేమీ చెప్పకుండా క్లుప్తంగా, "అతడు పైన పెంట్‌హౌస్‌లో ఉంటాడు," అని మాత్రమే చెప్పా.

"అతడితో మీకేమన్నా పరిచయం ఉందా?"

ఆ రాస్తున్న లేడీ కాప్ కొద్దిగా ముందుకు వంగింది. ప్రశ్న అడిగిన తీరే భిన్నంగా అనిపించింది.

"ఎప్పుడైనా ఎదురైతే 'గుడ్ మార్నింగ్' 'గుడ్ ఈవెనింగ్' అంతే. ప్రత్యేకమైన పరిచయం లేదు."

నిజంగా లేదా?

వారంరోజుల క్రితం మార్టిన్ కారిడార్‌లో ఎదురై, షనే గురించి హెచ్చరించాడు.

"షనే మీ ఇంటికి రాకుండా చూసుకో. వస్తే నువ్వే ఇబ్బందుల్లో పడతావ్," అని చెప్పాడు.

కానీ నేను అది కూడా చెప్పలేదు.

"ఇంకా..." అని ఆ లేడీ కాప్ నావైపు తదేకంగా చూస్తోంది. నా జుట్టు వైపు ఇష్టంగా చూసింది. ఇక్కడి వాళ్లకి ఇండియన్ జుట్టు అంటే చాలా ఇష్టం అని నాకు తెలుసు.

నా కళ్లలో ఏమి చూసిందో, "మీరేం భయపడవద్దు, ఇది ఫార్మాలిటీ మాత్రమే," అంది.

ఆ లేడీ కాప్‌కి పెద్దగా అనుభవం లేనట్టు కనిపిస్తోంది. కొత్తగా పోలీస్ ఉద్యోగంలోకి వచ్చినట్టుంది. ఆమె కళ్లలో ఇంకా దయ కనిపిస్తోంది. ఆమె ఇప్పటికీ మనుషుల్లో మంచిని చూస్తోంది.

లోపల నుండి ఆఫీసర్ వచ్చాడు.

"మిస్ పొన్ని, మీతో మాట్లాడాలి. లోపలికి వస్తారా?" అన్నాడు.

లోపలికి వెళ్లా.

నిజం చెప్పడం మంచిదా? వాళ్లు ఇది నాకిచ్చిన అవకాశమా?

"మీరు ఏమైనా గమనించినా, ఎవరిపైనైనా అనుమానం వచ్చినా, లేదా కొత్త వ్యక్తుల గురించి తెలిసినా మాతో చెప్పండి. మీ పేరు బయటకు రాకుండా చూస్తాం," అన్నాడు.

"సరే అండి," అని చెప్పి బయటకు వచ్చేశాను.

నా ముఖాన్ని ఎవరైనా పరిశీలంగా చూస్తే, నేనేదో దాస్తున్నానని అర్థమైపోతుందేమో అనిపించింది.

రెండు రోజుల తర్వాత మార్టిన్ చనిపోలేదని, అతను హాస్పిటల్లో కోలుకుంటున్నాడని చెప్పారు. గ్యాంగ్‌స్టర్ కావడంతో పోలీసుల అదుపులో ఉన్నాడని తెలిసింది.

పీటర్ అన్నాడు, "మార్టిన్ కాల్చింది తన సిస్టరే, కానీ మార్టిన్ పోలీసులకు తానే కాల్చుకున్నట్టు చెప్పాడట."

సెక్యూరిటీ గార్డులు ఎలా ఇలాంటి విషయాలు తెలుసు కుంటారో తెలియదు!

దాంతో షనే గురించి పోలీసులకి చెప్పాలా వద్దా అన్న నా సమస్య తీరిపోయింది.

ఈ లోపలే వాసు హడావుడిగా ఫోన్‌చేసి, "ఫ్యామిలీ ఎమర్జెన్సీ," ఇండియా వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిపోయాడు.



*శ్రీసుధ మోదుగు పల్నాడు జిల్లాలో జన్మించారు. ప్రస్తుతం జమైకా దేశంలో వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు. 2017లో తన మొదటి కవితాసంపుటిని ప్రచురించారు. తదనంతరం మరో రెండు కవితా సంపుటాలు, మూడు కథాసంపుటాలు వెలువరించారు. 'అంతర్హిత' వీరి తొలి నవల.*

వాసు వాళ్ల పాపకి బాగాలేదని వెళ్లాడని అతని క్లోజ్ ఫ్రెండ్ తరువాత చెప్పాడు.

వాసుకి పెళ్లైన విషయం ఇప్పటివరకు వాసు నాకు చెప్పక పోవడం ఆశ్చర్యంగా అనిపించింది.

నేను ఈ దేశానికి వచ్చి మూడు సంవత్సరాలైంది. నా కాంట్రాక్టు పీరియడ్ రెండు సంవత్సరాలు. ఆ రెండేళ్లు ముగిసిన తర్వాత ప్రతి ఆరు నెలలకు కాంట్రాక్టు పొడిగిస్తున్నారు. మాతో వచ్చినవాళ్లు నెమ్మదిగా వెళ్లి పోయినా నేను, వాసు మిగిలిపోయాము. టెక్నికల్‌గా నేను సౌండ్‌గా ఉండడం వల్లనేమో, నాకు మంచి పేరే ఉంది అక్కడ. నాతోపాటు వాసు ఉండిపోవడానికి కారణం అతని తెలివితేటల కంటే కూడా అతని ఓవర్ స్మార్ట్‌నెస్. వాసు నేనేదో తనకు ఎంతో దగ్గర మనిషిలాగా సలహాలు ఇచ్చేవాడు. నన్ను ప్రొటెక్ట్ చేస్తున్నట్లు ప్రవర్తించేవాడు. నామీద చాలా గౌరవం ఉన్నట్లు ఉండేవాడు. పనిచేయ డానికి వచ్చిన ఆరుగురిలో వాసూ, నేనూ తెలుగువాళ్లం కావడం వల్లనేమో అతనిమీద ఒక సాఫ్ట్ కార్నర్ ఉండేది.

మేం వచ్చిన ఆరు నెలలకే షనే మా ఆఫీస్‌లో జాయిన్ అయింది. పని విషయంలో స్మార్ట్‌గా ఉండేది. ఇంటర్న్ వచ్చిన షనేను త్వరగానే ఫుల్ టైం తీసుకున్నారు. ఆమె ముఖంలో ఏదో కళ ఎదుటివాళ్లని ఆకర్షిస్తుం దనుకుంటా. తను నవ్వడం తక్కువ. నవ్వినా, పెదాలను కొద్దిగా సాగదీసి వదిలేస్తుంది. చిన్న కళ్లు, సూటిగా ఉండే ముక్కు, పల్చటి పెదాలు, చిన్న ఎర్రని వెంట్రుక లతో ఉన్న గుండుతో బక్కపలచగా ఉండే షనేను వెనక నుంచి చూస్తే ఎవ్వరూ అమ్మాయని అనుకోలేరు. చాలా నిర్లక్ష్యంగా నడుస్తూ చేతిలో సిగరెట్‌తో అప్పుడప్పుడు కనిపించేది.

కంపెనీలో చాలామంది ఆమెను 'హూడీ గర్ల్' అని పిలుస్తారు. ఏ సీజన్‌లో అయినా, ఎంత వేడి ఉన్నా హూడీ వేసుకొని వచ్చేది. ఆమె వేసుకునే డ్రెస్, స్పోర్ట్స్ షూస్, ఇవన్నీ వర్క్ ప్లేస్ రూల్సుకు విరుద్ధమే. అయినా ఆమెకు ఎలాంటి ఇబ్బంది ఎదురవ్వడం నేను చూడలేదు. ఆఫీసులో ఆమెంటే భయపడేవాళ్లు ఎక్కువ. ఎందుకులే, ఈమెతో పెట్టుకోవడం? అనుకుంటారు. మా ఎం.డి.తో ఆమెకి ఏదో లింక్ ఉందని, అందుకే అంత పొగరుగా ఉంటుందని చిన్నపాటి రూమర్లు ఉండేవి.



షనే వచ్చిన కొత్తల్లో నన్ను ఇష్టపడేది కాదు. కానీ నా దగ్గర పని నేర్చుకోవాల్సిన అవసరం వలన నాకు దగ్గరగా ఉండాల్సి వచ్చింది. నెమ్మదిగా అది స్నేహంగా మారింది. మొదట్లో నా ఇంటి పేరుతో మిస్ పొన్ని అని పిలిచేది. నెమ్మదిగా లీల అనడం మొదలుపెట్టింది. సంవత్సరం క్రితం నేను ఇల్లు కోసం వెతుకుతుంటే, తక్కువ రెంట్‌కి ఒక మంచి అపార్ట్‌మెంట్ చూసింది.

అక్కడ తనకి తెలిసినవాళ్లు ఉన్నారని, సేఫ్ అని చెప్పింది.

ప్రతి శుక్రవారం తనతో కలిసి నైట్ బార్‌కి వెళ్లి బిల్ నేను పే చేసేదాకా వచ్చింది మా స్నేహం. షనే తాగుతుంది, కానీ తాగి నట్టుగా కనిపించదు. బార్‌లో కూర్చున్నప్పుడు మాత్రం మాటల మధ్యలో ఆమె స్టేట్ మెంట్స్ ఇస్తూ ఉండేది.

"ఇక్కడ కొద్దిగా బలహీనంగా కనిపిస్తే ఉపయోగించుకోవాలని చూస్తారు. నువ్వు బలంగా ఉండాలి, లేక తెలివిగా అయినా ఉండాలి."

"ఎప్పుడూ మనుషులను నమ్మకు, నమ్మిన తరువాత మోసం గురించి ఏడవకు. నమ్మడం అనేది మనల్ని మనం చేసుకునే మోసం."

ఇలా ఉండేది ఆమె ధోరణి.

సహజంగా ఆమె ఉండే నిర్లక్ష్యానికి, ఈ మాటలకి మధ్య చాలా అంతరం కనిపించేది. తన పర్సనల్ విషయాలు మాత్రం ఎప్పుడూ చెప్పేది కాదు.

అప్పుడప్పుడు నా గురించి కూడా అడిగేది. నేను ఫ్యామిలీ గురించి, నాన్న అంటే చాలా ఇష్టమని, చెల్లిని నేనే చదివిస్తున్నానని, ఇంట్లో అప్పులు తీర్చడానికే విదేశానికొచ్చినట్లు చెప్పేదాన్ని. ఆమెకు ఇండియన్లు గురించి, వాళ్లు ఫ్యామిలీకి ఇచ్చే విలువ గురించి, వాటిని కాపాడుకోవడానికి మేము చేసే త్యాగాల గురించి చెప్పేదాన్ని. ఇష్టంగా వినేది.

నెమ్మదిగా షనేకి ఫ్యామిలీ, అనుబంధాలు, ఇండియా గురించి ఆసక్తి పెరిగింది.

ఒక శనివారం సాయంత్రం షనే చాలా ఎమోషనల్‌గా ఉన్నట్లనిపించింది. మందు ముట్టుకోలేదు, ముఖంలో విషాదం కనిపించింది.

హఠాత్తుగా, "నువ్వెవరినైనా ప్రేమించావా?" అని అడిగింది.

"ప్రేమించా, కానీ అది నా గ్రోత్‌కి అడ్డం అవుతుందని వదిలేశా," అన్నా.

ఆమె నావైపు చూసి ఒకలాంటి నవ్వు నవ్వింది. ఆ నవ్వుని తర్జుమా చేసేంత ధైర్యం చేయలేకపోయా.

కాసేపాగి నెమ్మదిగా, "నీకు ఏమైనా అఫైర్స్ ఉన్నాయా?" అంది.

ఆ ప్రశ్న చాలా అవమానంగా అనిపించింది.

అది గమనించిందేమో, "తప్పుగా అనుకోకు, నేను మామూలుగా అడిగాను," అంది.

నేను సమాధానం ఇవ్వలేదు.

ఆరోజు కొత్తగా రెండు మూడు విషయాలు తెలిసాయి. ఆమెకి ఆమె ఫ్యామిలీ అంటే ఇష్టం ఉండదు. ఆమె కుటుంబ సభ్యులను ఎవరినీ కలవడానికి ఇష్టపడదు అని.

తరువాత నాలుగు రోజులకే షనే ఉద్యోగం రిజైన్ చేసిందని తెలిసింది. కనీసం నాతో ఒక్కమాట కూడా చెప్పలేదు.

వాసుని అడిగాను, షనే ఎందుకు రిజైన్ చేసిందని.

"వాళ్ల గురించి ఏమి చెప్తావ్, క్యారెక్టర్ లేని మనుషులు. ఎవడో దొరికుంటాడు, వెళ్లిపోయి ఉంటుంది," అన్నాడు.

అతడి గొంతులో హేళన, అంతకుమించిన చీప్‌నెస్. షనే వాళ్ల టీంలోనే ఉండేది. వాసు ఇక్కడివాళ్లను అలా ఎందుకు చూస్తాడో తెలియదు కాని, దాన్ని నా దగ్గర ఎప్పుడూ దాచేవాడు కాదు.

"ఆమెతో కాంటాక్ట్ ఉండకపోవడం మంచిది," అన్నాడు.

ఆఫీస్‌లో ఎవరో సీక్రెట్ బాయ్ ఫ్రెండ్ ఉన్నాడని, అతనికి పెళ్లై పిల్లలు ఉన్నారని తెలిసాక వెళ్లిపోయిందని, ఆమె అన్న గ్యాంగ్ స్టర్స్‌తో కలిసి తిరుగుతాడని... ఇలా రకరకాల రూమర్స్ వచ్చాయి ఆమె వెళ్లిపోయాక.

ఇన్ని రోజులు ఫ్రెండ్‌షిప్‌లో తను ఇవేవి చెప్పక పోవడంతో, 'ఆమె నిజంగా నా ఫ్రెండేనా?' అనే అను మానం కలిగింది.

*

ఇది జరిగి మూడు నెలల తరువాత షనే నుంచి మెసేజ్ వచ్చింది:

"లీలా, నాకు కొన్ని రోజులు నీ రూమ్‌లో షెల్టర్ కావాలి. ఇవ్వగలవా?"

"వీళ్లతో ఎంత స్నేహంగా ఉన్నా ఇంటికి తెచ్చి పెట్టుకోవద్దు," అని వాసు హెచ్చరించాడు.

అది నాతో షనేకి ఉన్న స్నేహం చూసి అన్న మాట కావచ్చు.

"షనేలాంటి వాళ్లతో స్నేహం మంచిది కాదు. ఎవరిని ఎక్కడ ఉంచాలో నీకు తెలియదు లీలా! ఇక్కడి వాళ్లు చాలా అవకాశ వాదులు."

"మనం ఏమో అవకాశం అంది పుచ్చుకొని ఇక్కడికి వచ్చాం, వీళ్లేమో అవకాశవాదులా," అన్నా కొంచెం గట్టిగానే. షనే నాకు అంత క్లోజ్ అని అప్పటి దాకా నేనూ అనుకోలేదు.

"చూడు లీలా, ఎదగడానికి, డబ్బు సంపాదించ డానికి మనం ఇక్కడ రేయింబగళ్లు కష్టపడతాము. అదంతా మనకోసం కాదు. మన ఫ్యామిలీకోసం," అన్నాడు.

చాలాసార్లు ఫ్యామిలీకోసం అనే మాట నేను ఎంతలా వాడతానో, వాసు అంతకంటే ఎక్కువే వాడు తుంటాడు. ఈ తరహా మాటలు మేమే కాదు దాదాపు ఇండియన్స్ సంభాషణల్లో తరచుగా వినిపిస్తూనే ఉండేవి.

ఎన్ని మాటలు మాట్లాడినా, పదిరూపాయల లాభం వస్తుం దని అనిపిస్తే, నా ఉద్యోగం పోయినాసరే, నన్ను తొక్కేస్తాడేమో వాసు అనిపిస్తుంది. అదేమాట వాసుతో అంటే, "లీల ఇక్కడ మనం బ్రతకాడానికి వచ్చాము, మనకోసం మనం ఆ మాత్రం స్వార్ధంగా ఉండాలి కదా! నేను నీ ఉద్యోగం వరకు మాత్రమే చేయగలను, అదే షనే అయితే పదిరూపాయల లాభం ఉంటే నిన్ను చంపేస్తది కూడా," అంటాడు వాసు పెద్దగా నవ్వుతూ.

ఎందుకో షనే గురించి వాసుతో వాదించడం నాకు ఇష్టం లేకపోయింది. షనేను కాదనడానికి నాకు పెద్ద కారణం కనబడలేదు. నిజం చెప్పాలంటే, ఆమె గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నాలో ఉందేమో అనిపించింది.

షనేకు రమ్మని చెప్పా.

షనే ప్రవర్తన ఇదవరకులాగా లేదు. చీకటి పడ్డాక వస్తుంది, తెల్లవారకముందే వెళ్లిపోతుంది. ఆమె ఇక్కడికి వచ్చేది ఏదో గమనించడానికి అన్నట్లుగా ఉండేది. నా వస్తువులన్నీ తనవిలా వాడుతుండేది. నన్ను ఎలాంటి అనుమతి అడగకుండా, కిచెన్‌లోకి వెళ్లి వంట చేసుకొని తినేది. నన్ను కనీసం తింటావా అని అడిగేది కాదు.

"నువ్వు వండుకున్నాక నన్ను కనీసం తింటావా అని అడగవేంటి?" అన్నా ఓ రోజు నవ్వుతూనే.

"అడగాలా నాకు తెలీదు," అంది. తన మాటలు నిజాయితీ గానే అనిపించాయి.

ఒక్కోసారి నన్ను పరీక్షించడానికి వచ్చిందా? అన్నట్లుగా అనిపించేది. నా ముందు సోఫాలో జారిపోయి కాళ్లు టీపాయ్ మీద వేసుకొని టీవీ పెట్టుకొని ఫుట్‌బాల్ చూస్తూ కూర్చుంటుండేది. నేను పనిచేస్తున్నా, సాయం కావాలా అని అడగదు. వచ్చిన మూడు రోజులకే నాకు చిరాగ్గా అనిపించింది. షనే పద్ధతి నచ్చడంలేదు. వాసు మాటలే నిజం ఏమో అనిపించేది.

ఆ లోపు కారిడార్‌లో మార్టిన్ కలిసాడు.

"షనే ఇక్కడ ఉండటానికి వీల్లేదు. లేకపోతే నువ్వే ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తుంది," అని బెదిరించి వెళ్లి పోయాడు.

తనకెవరో తెలుసని తక్కువలో అపార్ట్‌మెంట్ ఇప్పించింది షనే, అంటే మార్టినేనా తెలిసిన వ్యక్తి. వెళ్లి వెళ్లి వీళ్ల గొడవల్లో ఇరుక్కున్నానా అనిపించింది. షనేకి మార్టిన్ గురించి చెప్పి, 'వెళ్లిపో,' అన్నా.

"అతడు ఏమీ చేయడు, అతడు నా స్టెప్ బ్రదర్," అంది.

"మరి ఎందుకు బెదిరిస్తున్నాడు?" అన్నా.

"నా బాయ్‌ఫ్రెండ్ నన్ను మోసం చేసాడని కోపంతో మార్టిన్ అతడిని షూట్ చేస్తానని చెబుతున్నాడు. నేను అడ్డుకుంటున్నా. నన్నేమీ చేయడులే," అంది షనే.

అయినా వెళ్లమని అన్నా.

"ఇంకొన్ని రోజులు టైం ఇవ్వు," అంది.

స్టెప్ బ్రదర్ పక్కనే ఉన్నా షనే నా దగ్గర షెల్టర్ అడగడం, అంతా గందరగోళంగా అనిపించింది.

ఖరాఖండిగా, "వెళ్లిపోవాలి," అన్నా.

"ఇక్కడ ఉండనిచ్చినందుకు థాంక్స్. నువ్వు నాకు మంచి స్నేహితురాలివి," అని చెప్పి షనే వెళ్లిపోయింది. ఆమె వెళ్లిపోవడం రిలీఫ్ అనిపించింది.

ఆ తరువాత నాలుగురోజులకు ఈ కాల్పుల గొడవ.

ఎయిర్‌పోర్ట్ చెక్ ఇన్ అయ్యాను. సెక్యూరిటీ గేట్ వైపు నడుస్తున్నా.

"లీలా!" అని షనే పిలుస్తుంది.

ఉలిక్కిపడ్డాను.

షనే వేగంగా వచ్చి హత్తుకుంది.

"నిన్ను మిస్ అవుతానేమో అనుకున్నా, నన్ను మర్చిపోకు," అని చెక్కతో చేసిన చిన్న నల్లపిల్ల బొమ్మ ఇచ్చింది. మార్టిన్ ఎలా ఉన్నాడు అని, ఇంకా ఏవో అనుమానాలు అడగాలనుకున్నా, కానీ నవ్వుతూ కామ్‌గా ఉండిపోయా.

షనేలో ఏదో మార్పు. బక్క పలచటి శరీరం పైన చిన్న బేబీ బంప్, ఉలిక్కిపడ్డా. షనే కళ్లు మెరుస్తున్నాయి.

చేతికి ఉన్న బ్రాస్లెట్ ఆమెకి పెట్టి, "నువ్వు నీలానే ఉండు, టేక్ కేర్," అన్నా.

"యు ఆర్ నాట్ ఓన్లీ మై ఫ్రెండ్, యు ఆర్ మై ఫ్యామిలీ," అంది షనే నన్ను చుట్టుకుంటూ,

ఏది ఫ్యామిలీనో, దేన్ని ఫ్యామిలీ అంటారో షనేకి, మార్టిన్‌కి తెలిసినంతగా నాకేమి తెలుసు. సిగ్గుగా అనిపించింది.

ప్లేన్ గాల్లోకి ఎగిరింది. చుట్టూ సముద్రం ఉన్న ఈ చిన్న ప్రదేశంలో మనుషులు ఎన్ని సముద్రాలు మోసుకుని తిరుగుతున్నారో! కిటికీకి తల ఆన్చి కళ్లు మూసుకున్నా, అక్కడక్కడా చుక్కల్లాగా కనిపించే సంగతులన్నింటి మధ్య గీతలేవో మెరుస్తున్నాయి. పొరలు పొరలుగా అనుమానాలు విడిపోతున్నాయి. చెవుల్లో గుసగుసగా షనే ఏదో చెప్పి నవ్వుతుంది. ❀



జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

# మామా! చందమామ!

మా తాతగారికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. పెద్దకూతురు మా అమ్మగారు. మా అమ్మకి మా మామయ్య అంటే మహా ఇష్టం. 'తమ్ముడూ తమ్ముడూ' అంటూ ఎప్పుడూ పలవరించేది. అలాగే మా అమ్మంటే... మా మామయ్యకు కూడా చాలా ఇష్టం. 'అక్కా అక్కా' అంటూ మా ఇంట్లోనే ఉండేవాడాయన.

వారి పేరు తాతా సత్యసోమశేఖరరావు. అగ్రహారం కంచరవీధిలో ఉండేవారాయన. మేము వేమకోటివారి వీధిలో ఉండేవాళ్లం. ఆఫీసు తర్వాత నేరుగా వారింటికి వెళ్లేవాడు కాదు మామయ్య, ముందుగా మా ఇంటికి వచ్చేవాడు. వచ్చి, అక్కాబావలతోనూ, మేనల్లుళ్లతోనూ ముచ్చట్లు పెట్టుకుని, ఏ రాత్రికో ఇంటికి వెళ్లేవాడు. అప్పటికి పిల్లలకోసం ఆయన తెచ్చిన మెత్తనిపకోడి చల్లారి రుచిగా ఉండేదికాదక్కడ. మేము మాత్రం మామయ్య తెచ్చిన వేడివేడి మెత్తని పకోడి అన్నంలో నంజుకుని తినేసేవాళ్లం.



మా అమ్మకి అయిదుగురు కొడుకులూ, ఇద్దరు కూతుళ్లు. మా మామయ్యకి ఏడుగురు కూతుళ్లూ, ఒకడే కొడుకు. రెండూ పెద్ద కుటుంబాలే! రెండూ పేద కుటుంబాలే! మామయ్య ఎకౌంటెంట్‌గా ఓ జ్యూట్ మర్చంట్ దగ్గర పనిచేసేవాడు. తెల్లగా, లావుగా, అంతెత్తున ఉండేవాడు మామయ్య. ఇన్ షర్ట్ చేసేవాడు. సైకిల్ తొక్కుకుంటూ ఆఫీసర్ లెవల్లో కనిపించేవాడు.

మామయ్య ఇంటికొచ్చాడంటే... నాకు మహదానందంగా ఉండేది. ఆయన ఎంతసేపు ఇంట్లో ఉంటే... అంతసేపూ ఆ సైకిల్ నాదే! అవి నాకు సైకిలొచ్చిన కొత్త రోజులు కావడంతో నా చేతికి సైకిల్ అందిందంటే... నన్నాపడం ఎవరి తరమూ కాకపోయేది. సైకిల్ పంక్చరైనా, సైకిల్ చెయిన్ తెగిపోయినా, కిందపడి సైకిల్ వంకరపోయినా మామయ్య నన్నేనాడూ తిట్టలేదు సరి కదా, నాకు దెబ్బలు తగిలాయేమోనని కంగారు పడేవాడు. గాయం అయితే కడిగి, ఆచోట పసుపు రాసేవాడు. ఏం కాదులేరా! తగ్గిపోతుందని ధైర్యం చెప్పేవాడు. సైకిల్ ఇవ్వడం మానేవాడు కాదు, తీసు కెళ్లు! రెచ్చిపో! అని ప్రోత్సహించేవాడు. జాగ్రత్తరోయ్ అని హెచ్చరించేవాడు. అప్పుడు అనిపించేదిలా–

ఎవరైతే మనకి సాయం చేస్తారో, ఎవరైతే మనకి ధైర్యం చెబుతారో, ఎవరైతే మనల్ని ప్రోత్సహించి, జాగ్రత్తలు చెబుతారో వారే మేనమామ అని. కుటుంబం అనేది గొప్ప పుస్తకం అయితే అందులో అందమైన పేజీలన్నీ మామయ్యే! మండువేసవిలో నిమ్మకాయనీరు లాంటివాడు మామయ్య. ఆయన లేని ఇల్లు, ఇల్లుకాదు నా ఉద్దేశంలో.

దీపావళికి రెండు చిచ్చుబుడ్లూ, ఇంకొన్ని మతాబులూ తెచ్చిచ్చేవాడు మామయ్య. అలాగే భగినీహస్త భోజనానికి మా ఇంటికి వచ్చేవాడు. అమ్మకి కొత్త చీర కొనిపెట్టేవాడప్పుడు. వీధి చివర వేచిచూసే నన్ను దగ్గరగా తీసుకుని, ఏ సినిమాకి వెళ్తావురా? అనడిగి, రూపాయి చేతిలో పెట్టేవాడు. మామయ్య ఇచ్చిన డబ్బులతోనే ఆ రోజుల్లో చాలా సినిమాలు చూశాను. నేను గుర్తెరిగి, మామయ్య ఇచ్చిన డబ్బులతో చూసిన మొట్టమొదటి సినిమా వీరాభిమన్యు. వేణుగోపాల్ టాకీసులో చూశాను. ఆ సినిమా నుంచే నేల నలభై అయిదు పైసలు చేశారు. అంతవరకూ టిక్కెట్టు ముప్పయి పైసలే!

కొన్నాళ్లకు మామయ్య విజయనగరం వెళ్లి పోయాడు. అక్కడ విజయనగరం ప్రెస్&మిల్స్‌లో అకౌంటెంటయ్యాడు. సెలవుదినాల్లోనూ, పండగల్లోనూ అగ్రహారానికి వచ్చేవాడు. మామయ్యకి సాంబారు, బంగాళాదుంప వేపుడంటే ఇష్టం. అందుకని ఆయనవచ్చే దంటే అమ్మ వేడివేడిగా చేసిపెట్టేదవి. సాయంత్రంపూట తమ్ముడికి ఇష్టం అని పప్పు చేగోడీలు చేసేది. మామయ్యే చేగోడీలు నలిచేవాడు. పండగపూటా సంక్రాంతికి తనింట్లో, విజయనగరంలో ఉండేవాడు కాదు మామయ్య. మా ఇంటికే వచ్చేవాడు. మేనల్లుళ్లతోనే పేకాడేవాడు. తాను ఓడిపోతే ఓకే! గెలిస్తే మాత్రం ఆ డబ్బులు ఉంచు కునేవాడు కాదు. మేనల్లుళ్లు ఎవరెవరు ఎంత ఓడిపో యిందీ తెలుసుకుని తిరిగిచ్చేసేవాడు. రాత్రిపూట సెకెండ్ షో సినిమాలకు తీసుకువెళ్లేవాడు. అక్కినేని అదృష్ట వంతులు, దసరాబుల్లోడు, కొడుకు–కోడలు సినిమాలు అలా చూసినవే!

నా కథ విశాఖ రేడియో స్టేషన్ నుంచి ప్రసార మయిన రోజున భారీ ఎత్తున దానిని సెలబ్రేట్ చేశాడు మామయ్య. అందరికీ దేవీవిలాస్ నుంచి నేతి దోసెలు తెప్పించాడు. పెద్దల్లో పెద్దవాడిగా ఉండి, పిల్లల్లో పిల్లాడిగా ఉండేవాడు మామయ్య. అమ్మకీ, నాన్నకీ, అన్నయ్యలకీ చెప్పుకోలేని చాలా విషయాలు మామయ్యకు చెప్పేవాణ్ణి. నేను మద్రాసు వెళ్లిపోతున్న సంగతి ముందుగా చెప్పింది మామయ్యకే! అమ్మానాన్నలకి చెబితే పంపరని, చెప్ప కుండా వెళ్తున్నానన్నాను. సినిమాలకు కథలు రాస్తావా? రాయగలవనుకో! కాని జాగ్రత్తరోయ్! అని చెప్పి, నన్ను రైలు ఎక్కించిన వ్యక్తి మా మామయ్యే! వద్దువద్దన్నా అయిదు వందల రూపాయలు చేతిలోపెట్టాడు. మద్రాసు చేరుకోగానే ఎక్కడ ఉన్నదీ పూర్తి అడ్రస్ ఉత్తరంగా రాసి ముందు పడేయమన్నాడు. కళ్లు చెమర్చుకున్నాడు.

ఆనాటికే అక్కతో వియ్యమందాడు మామయ్య. ఆయన పెద్ద కూతురు నాగరత్నాన్ని మా అన్నయ్య గణపతిరావు గారు వివాహం చేసుకున్నారు.

1973లో అనుకుంటాను, మాయదారి మల్లిగాడు సినిమా రిలీజైంది. పెద్ద హిట్టయింది. ఆ సినిమా చూడాలని నేను విజయనగరం వెళ్తే, పద! చూపిస్తాను అన్నాడు మామయ్య. లక్ష్మీసరస్వతి టాకీసుకి తీసుకెళ్లాడు. గుంపులో దూరుకుని, చొక్కా చించుకుని మరీ రెండు టిక్కెట్లు సాధించాడు. లోపలికి వెళ్లబోతుంటే... మామయ్య రెండో అల్లుడు వచ్చాడక్కడకి. ఆయనకి టిక్కెట్టు దొరకలేదు. దాంతో ఆయనకి ఓ టిక్కెట్టు, నాకో టిక్కెట్టిచ్చి, మీరు చూసి రండి అన్నాడు. తాను ఇంటికి వెళ్తానన్నాడు. చిరిగిన చొక్కా వేలాడుతుంటే...సైకిల్ ఎక్కి వెళ్లిపోయాడు. ఆ దృశ్యం ఇప్పటికీ నాకు గుర్తుంది. ఎందుకో తెలియదు. ఆ క్షణం గట్టిగా ఏడవాలనిపించింది.

కుటుంబ బంధాలూ, విలువలంటే మామయ్యకు గౌరవం ఎక్కువ. వాటికోసం ఆస్తుల్ని అమ్ముకున్నాడు. ఆఖరికి అగ్రహారంలో ఇల్లు అమ్ముకుంటూ, వచ్చిన మొత్తాన్ని మా అమ్మా, పిన్ని ముందు ఉంచి, మీకెంత కావాలో మీరే తీసుకోండే! మిగిలిందే నేను తీసుకుంటానన్నాడు. దానికి అక్కచెల్లెలిద్దరూ మామయ్యని గట్టిగా కౌగలించుకుని కన్నీరు పెట్టుకున్నారు. చెరో వందా తీసుకుని, మిగిలిన లక్షా ఇరవై నాలుగువేల ఎనిమిది వందలూ ఆయనకే ఇచ్చేశారు. ఆ డబ్బుతోనే ఆయన రెండో అమ్మాయి, మూడో అమ్మాయి పెళ్లిళ్లు చేశాడు. నాలుగో అమ్మాయి పెళ్లి అప్పుచేసి చేశాట్ట! అయిదో అమ్మాయి నా భార్య రమణి. నాతో ఆమె పెళ్లికి ససేమిరా ఆయన ఒప్పుకోలేదు. నేను నచ్చక, నాకు రమణిని ఇవ్వడం ఇష్టంలేకకాదు, మా అమ్మకు వచ్చే కట్నం పోతుందన్న బాధ. మీ అమ్మకి నీ మీద రెండు లక్షల కట్నం వస్తుందిరా! నేనేమివ్వగలను? వద్దురా! ఈ మాటలు మనమధ్యే ఉండిపోనీ అన్నాడు. నేను వినలేదు. జరిగిందంతా అమ్మకి చెప్పాను. దానికి అమ్మ పెద్దగా ఏడ్చింది. అయ్యయ్యో అని జాలిపడింది. తానే స్వయంగా విజయనగరం వెళ్లి రమణిని తన కోడలిని చెయ్యమని తమ్ముణ్ణి అడిగింది. పైసా కట్నం వద్దన్నది. పెళ్లి చేసింది.

హైదరాబాద్ అంటే మామయ్యకి చాలా ఇష్టం. ఇక్కడి వాతావరణం బాగుంటుందనీ, హాయిగా ఉంటుందనీ అనేవాడు. తరుచూ వచ్చేవాడిక్కడకి. ఆసరికి నేను మద్రాసు నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాను. ఈనాడులో చేరాను. ఆదివారాలు నేను అబిడ్స్‌లో పాత పుస్తకాలు కొంటే...అన్నీ సంచిలో సర్ది భుజాన్న మోసేవాడు. బరువుగా ఉందా మామయ్యా అంటే... లేదురా! తల్లి సరస్వతిని మోయడం బరువు అనుకుంటే ఎలా? అని నవ్వేవాడు.

మామయ్యలో నేను మా నాన్నని చూశాను. అమ్మని చూశాను. అన్నయ్యనీ, అక్కనీ, చిన్ననాటి స్నేహితుణ్ణీ చూశాను. అల్లరికీ, ఆనందానికీ మేనమామ ఉండాలనుకున్నాను. మేనమామంటే ఒక అదృష్టం అనుకున్నాను. అమ్మ తర్వాత మీరు అభిమానించే వ్యక్తి ఎవరని అడిగితే టక్కున నేను మా మామయ్యనే చెబుతాను. అందుకేనేమో తల్లో మేనమామో అన్నారు. గొప్పగా ఎలా బ్రతకాలో బ్రతికి చూపించాడు మా మామయ్య. అనుబంధాలనూ, ఆత్మీయతలనూ, ఎలా కాపాడుకోవాలో కూడా చెప్పాడు. అలా చెబుతూనే కన్ను మూశాడు. నాకు తెలిసి, మా కుటుంబాల్లో మామయ్యదే మొదటి మరణం. తట్టుకోలేకపోయాం. అందరం భోరున ఏడ్చాం.

మామయ్య లేడు! మామయ్య రాడని బాధపడని రోజు లేదు. తర్వాత తర్వాత తేరుకున్నాం. మామయ్య అంటే ఒక వరం! మామయ్య అంటే చల్లని దీవెన అని చేతులుజోడించాం. ఆయనకి నమస్కరించాం.

1985 వరకూ బంధాలూ, అనుబంధాలూ అందరిళ్లల్లోనూ ఇలాగే ఉండేవనుకుంటాను. తర్వాతే మారిపోయారంతా. ప్రపంచీకరణా, వలసలూ, వస్తు వ్యామోహాలూ మనుషులను ఛిన్నాభిన్నం చేశాయి. కుటుంబబంధాలూ, మానవసంబంధాలూ మాయమయిపోయాయి. మృగ్యమయిపోయాయి. ❀



# కోణార్క్

## మంత్రి కృష్ణమోహన్

కాలం సాక్షికంగా చెరిపేసిన చిత్రం
ఈ సూర్య దేవాలయం
చెరిపేయడం సొంతం
ఒక్కసారిగా జరగలేదు సుమా!

ఒక కాలం చెరిపినది కాదు
అనేక కాలాలు అనేకమార్లు
మనుషుల చేతుల్తో-
ప్రకృతి చేతుల్తో-
పెద్ద చెరిపివేతలు కొన్నైతే
చిన్న చిన్న చెరిపివేతలు కొన్ని

కాలం, మనుషుల చేతులనెడి
ప్రకృతి చేతులనెడి
రబ్బరుతో చెరిపేస్తే
రాలిన నుసి ఉందే-
అదీ ఒక్కచోట లేదు
అక్కడక్కడే రాలిపడినా
అది అక్కడా అక్కడా
భద్రపరచబడింది కొంత కొంత

కొంత కొంత అప్పుడప్పుడూ
దొంగిలించబడింది కూడా
ఆ చెరిగిన గీతల జాడలు
ఇపుడు ఎవరికి మాత్రం తెలుసు స్పష్టంగా!

తిరిగి గీసే చిత్రం ఎంతమాత్రం కాదు
కాలం గీసిన చిత్రం కదా
కాలమే చెరిపేసిన చిత్రం కదా
తక్కిన ఆ నుసి ఏ గాలిలోనో
ఏ ధూళిలోనో ఏ అరణ్యంలోనో
భూగర్భంలోనో సముద్రంలోనో
కొంత సముద్రాలు దాటి కూడానేమో!

ఒకరు స్వహస్తాలతో గీసి చెరిపిన చిత్రాన్నయితే
పునర్లిఖించవచ్చునేమో
కానీ ఇది కాలం చేసిన పని!

మనిషి కూర్చబోయే చిత్రం అసమగ్రమే కానీ,
ఆ అసమగ్ర చిత్రాన్నే
ముందు ముందు కాలం
సంబరంగా తిలకిస్తుంది, పులకిస్తూ!



*మంత్రి కృష్ణమోహన్ ప్రకాశం జిల్లాలో జన్మించారు. రెండు కవితాసంపుటాలు ప్రచురించారు. వృత్తిరీత్యా గణితశాస్త్ర ఉపాధ్యాయులు. 2013 సంవత్సరానికిగాను కేంద్ర సాహిత్య అకాడెమి యువ పురస్కారం లభించిన తొలి కవి. నివాసం ప్రకాశం జిల్లా మార్కాపురం.*

జలపతి & శ్రీ అట్లూరి

# భక్తి పెంచుకుంటున్న హీరోలు



***తెలుగు సినిమా ఇప్పుడు భక్తి చుట్టూ తిరుగుతోంది. ఎలాగోలా తమ సినిమాల్లో పౌరాణికం లేదా భక్తిరసాన్ని మిళితం చేయాలని మేకర్స్ గట్టిగా భావిస్తున్నారు. 'హనుమాన్', 'కార్తికేయ' సినిమాలు దేశవ్యాప్తంగా పెద్ద హిట్టవ్వడం... ఆమధ్య వచ్చిన 'కల్కి' సినిమాలో కూడా మహాభారతం అంశాల్ని ప్రస్తావించడం... ఈ రకమైన సినిమాలపై ప్రేక్షకులకు ఆసక్తి పెరిగిందనే విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి.***

***దీంతో పౌరాణికం లేదా భక్తిరసాన్ని కాస్త టచ్ చేయాలని దర్శకనిర్మాతలతో పాటు హీరోలు కూడా భావిస్తున్నారు. మొన్ననే 'కన్నప్ప' లాంటి భక్తిరస చిత్రం వచ్చింది. అన్నీ తానై మంచి విష్ణు నటించిన ఈ సినిమాలో యాక్షన్, రొమాన్స్ లాంటివి చూపించినప్పటికీ, ప్రధాన అంశం మాత్రం భక్తిరసమే. ఇప్పుడు ఇదే కోవలో రామాయణం, మహాభారతాలతోపాటు దేవుళ్లను స్పృశిస్తూ చాలా సినిమాలు తెరకెక్కుతున్నాయి. చివరికి రాజమౌళి, మహేష్‌బాబు సినిమాలో కూడా పౌరాణిక అంశాల ప్రస్తావన వస్తుందని భావిస్తున్నారు.***

### రాజమౌళి - మహేష్‌బాబు చిత్రం

మహేష్‌బాబు హీరోగా రాజమౌళి ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. కెరీర్‌లో మహేష్‌బాబుకు ఇది 29వ చిత్రం. ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ విజయం తర్వాత రాజమౌళి చేస్తున్న సినిమా ఇది. అత్యంత రహస్యంగా ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. ఎలాంటి లీకులకు తావులేకుండా సైలెంట్‌గా షూటింగ్ కొనసాగిస్తున్నారు.

ఈ సినిమాకు సంబంధించి ఎప్పటికప్పుడు లీకులు వస్తూనే ఉన్నాయి. అడవి నేపథ్యంలో, వివిధ దేశాల మధ్య నడిచే ఇండియానా జోన్స్ తరహా కథతో ఈ సినిమా వస్తోందనే ప్రచారం సాగుతోంది. ఇందులో కొంత నిజం కూడా ఉంది. అయితే ఇంతకంటే ఆసక్తి రేకెత్తించే అంశం ఏంటంటే, మహేష్-రాజమౌళి

సినిమాను రామాయణం నుంచి ప్రేరణ పొంది తెరకెక్కిస్తున్నారట. కేవలం యాక్షన్-అడ్వెంచర్ కాకుండా.. సినిమాలో మైథాలజీ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయనేది తాజా సమాచారం.

### ఎన్టీఆర్ - త్రివిక్రమ్

ఇక ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో కూడా ఓ మైథాలజీ రాబోతోంది. సినిమాల్లో ఇప్పటివరకు ఎవ్వరూ టచ్ చేయని కార్తికేయుని కథాంశాన్ని ఈ సినిమాకోసం ఎంచుకున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఎన్టీఆర్ ఇప్పటికే రీసెర్చ్ మొదలుపెట్టినట్టు కనిపిస్తోంది. తాజాగా మీడియాకు కనిపించిన ఎన్టీఆర్, చేతిలో 'మురుగ: ద లార్డ్ ఆఫ్ వార్, ద గార్డ్ ఆఫ్ విస్డమ్' అనే పుస్తకాన్ని పట్టుకున్నాడు. అంటే, కార్తికేయుడి గురించి ఎన్టీఆర్ తెలుసుకునే పనిలో పడ్డాడన్నమాట. నిర్మాత నాగవంశీ చెప్పినట్టు కార్తికేయ పురాణం గురించి చాలా తక్కువమందికి తెలుసు. ఇతడ్ని సుబ్రమణ్యస్వామి అని కూడా పిలుస్తారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో మురుగ, మురుగన్ అనే పేర్లతో పిలుస్తారు.

ఇప్పుడీ దేవుడి చరిత్రను తనదైన శైలిలో చెప్పబోతున్నాడు త్రివిక్రమ్. ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్‌కు చాలా టైమ్ పడుతుందని గతంలోనే వెల్లడించాడు నాగవంశీ. ఆ పనులు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం వెంకటేష్‌తో సినిమా చేయడానికి రెడీ అవుతున్నాడు త్రివిక్రమ్. ఆ మూవీ పూర్తయిన వెంటనే ఎన్టీఆర్‌తో కార్తికేయ ప్రాజెక్టు మొదలవుతుంది. త్రివిక్రమ్ చేయబోతున్న పూర్తిస్థాయి పౌరాణిక చిత్రం ఇది.

### యష్ 'రామాయణం'

ఇక హీరో యష్ అయితే నేరుగా రామాయణం సినిమాలోనే నటిస్తున్నాడు. హిందీలో తెరకెక్కుతున్న రామాయణ సినిమాలో రావణుడిగా కనిపించబోతున్నాడు యష్. ఈ సినిమాకోసం అతడు పూర్తిగా మేకోవర్ అయ్యాడు. అంతేకాదు, సినిమాపై నమ్మకంతో సహ-నిర్మాతగా కూడా మారాడు. తాజాగా సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్, రాముడి పాత్రలో రణబీర్‌ను, రావణుడి లుక్‌లో యష్‌ను అద్భుతంగా చూపించింది.



రణబీర్ కపూర్, సాయిపల్లవి హీరోహీరోయిన్లుగా తెరకెక్కుతోంది రామాయణ. ఇండియాలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది ఈ సినిమా. ఈ సినిమా బడ్జెట్ ప్రాథమికంగా వెయ్యి కోట్లు. ఆ తర్వాత 1200 కోట్ల రూపాయలకు చేరింది. రెండు భాగాలుగా రాబోతున్న రామాయణ ప్రాజెక్టులో మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా ఇచ్చారు. నితీష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యష్ లుక్స్‌ను ఇప్పటికే విడుదల చేశారు.

### కల్కి రెండో భాగం

ఇక కల్కి సినిమా గురించి అందరికీ తెలిసిందే. పూర్తిగా భారతంలోని పాత్రల్ని తీసుకొని, దానికి ఫిక్షన్ జోడించి తెరకెక్కించిన సినిమా ఇది. ఓ సరికొత్త కథాంశంతో, ప్రభాస్ హీరోగా వచ్చిన ఈ సినిమా దేశవ్యాప్తంగా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడీ సినిమాకు త్వరలోనే రెండో భాగం కూడా రాబోతోంది. కల్కి-2 ఇంకా సెట్స్ పైకి రానప్పటికీ, ఎప్పటికప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారుతోంది.

ఈ సినిమాలో అమితాబ్‌బచ్చన్ అశ్వద్ధామగా కనిపించారు. ఇక ప్రభాస్ కర్ణుడి పాత్రలో, విజయ్ దేవరకొండ అర్జునుడి పాత్రలో కనిపించారు. ఇక ఈ

సినిమాలో కష్ణుడి పాత్ర కూడా ఉన్న విషయం తెలిసిందే. పార్ట్-2లో ఈ పాత్రలన్నీ కొనసాగుతాయి. దీనికి అదనంగా మరికొన్ని పౌరాణిక పాత్రలు కూడా వచ్చి చేరే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై నాగ్ అశ్విన్ తెరకెక్కించబోతున్న కల్కి-2 కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది.

## జై హనుమాన్

ఇక ఇండియా మొత్తం ఎదురుచూస్తున్న మరో చిత్రం జై హనుమాన్. గతేడాది సంక్రాంతికి వచ్చిన హనుమాన్ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్ చరిత్రలోనే సంక్రాంతి సీజన్‌లో అతిపెద్ద విజయంగా నిలిచింది ఈ మూవీ. అలాంటి సినిమాకు సీక్వెల్‌గా రాబోతోంది జై హనుమాన్. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా ఈ సినిమా ఆల్రెడీ సెట్స్ పైకి వచ్చింది. ఫస్ట్ లుక్ కూడా రిలీజై, అందర్నీ ఆకట్టుకుంది.

హనుమాన్ సినిమా చివరిలోనే జై హనుమాన్ ప్రాజెక్టును ప్రకటించారు. కీలకమైన హనుమాన్ పాత్ర కోసం ఎవర్ని తీసుకుంటారనే చర్చ జోరుగా సాగింది. ఎట్టకేలకు సస్పెన్స్‌కు తెరదించుతూ, గతేడాది అక్టోబర్‌లో రిషబ్‌శెట్టి పేరును ఘనంగా ప్రకటించారు. ఇప్పుడు అందరి చూపు సినిమాలో రాముడి పాత్రపై పడింది. ఈ పాత్రకు రామ్‌చరణ్‌ను తీసుకున్నారనే ప్రచారం జరిగినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. మొత్తానికి భారీ అంచనాల మధ్య, పూర్తిస్థాయి పౌరాణిక అంశాలతో వస్తోంది జై హనుమాన్ సినిమా.

## హరిహర వీరమల్లు

పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమాలో కూడా పౌరాణిక అంశాల్ని స్పృశించినట్టు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా ఇందులో పవన్ కల్యాణ్ పాత్రను పురాణాల నుంచి తీసుకున్నట్టు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. ఈ సినిమాలో హీరో పాత్ర చిత్రణపై వివాదాలు చెలరేగిన విషయం తెలిసిందే. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పండుగ సాయన్న జీవితం ఆధారంగా హరిహర వీరమల్లు తీశారనే ప్రచారం నడిచింది. దీన్ని ఖండించిన మేకర్స్, సినిమాలో పవన్ పాత్రకు ఇతిహాసాలతో ముడిపెట్టారు.

పురాణాల ప్రకారం, అయ్యప్ప స్వామిని శివుడు-మోహినిల కుమారుడిగా, శైవం-వైష్ణవం మధ్య వారధిగా ఎలా వర్ణిస్తారో... అలాగే హరిహర వీరమల్లును శివుడు-



విష్ణువుల అవతారంగా చూపించామని మేకర్స్ స్పష్టం చేశారు. హరి అంటే విష్ణువు, హర అంటే శివుడు. అందుకే టైటిల్‌లో హరిహర అనే పేరు జోడించామన్నారు. శివుడు, విష్ణువుల అవతారం 'వీరమల్లు' అని తెలిపేలా ఈ చిత్రంలో పలు అంశాలు ఉంటాయన్నారు. విష్ణువు వాహనం గరుడపక్షిని సూచించే డేగను ఈ చిత్రంలో ఉపయోగించారు. ఈ చిత్రంలో కథానాయకుడు ధర్మాన్ని రక్షించడానికి, ధర్మంకోసం పోరాడటానికి శివుడు, విష్ణువుల ప్రతిరూపంగా కనిపిస్తాడని మేకర్స్ వెల్లడించారు.

## అఖండ 2

ఇక *అఖండ-2* సంగతి అందరికీ తెలిసిందే. పూర్తిగా శివభక్తి, శివుడి అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలకృష్ణ ఇందులో అఘోరాగా కనిపించబోతున్నారు. ఆల్రెడీ గ్లింప్స్ కూడా రిలీజైంది. త్రిశూలంతో బాలకృష్ణ చేసిన విన్యాసాల్ని అందులో చూపించారు. *అఖండ* సినిమాకు సీక్వెల్‌గా వస్తోంది ఈ చిత్రం.

నిజానికి *అఖండ* సినిమాలో భక్తిరసం కాస్త తక్కువ. అందులో ద్వితీయార్థంలో మాత్రమే భక్తిరస అంశాలు, దైవాంశాల్ని చూపించారు. సినిమా పెద్ద హిట్టవ్వడంతో, *అఖండ-2*లో పూర్తిస్థాయిలో భక్తిరస అంశాల్ని చూపించాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు, *అఖండ*లో ఓ పార్ట్‌లో మాత్రమే అఘోరా పాత్ర కనిపిస్తుంది. పార్ట్-2లో ఇదే ప్రధాన పాత్ర. సినిమా మొత్తం ఈ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. బోయపాటి శ్రీనివాస్ దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయబోతున్నారు.

## 14 లోకాల విశ్వంభర

ఈ జాబితాలో మొన్నటివరకు *విశ్వంభర* సినిమా లేదు. చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈ సినిమా పూర్తిస్థాయిలో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో వస్తుందని అంతా భావించారు. కానీ ఇందులో కూడా పౌరాణిక అంశాలు, భక్తిరసం ఉన్నాయని దర్శకుడు వశిష్ఠ తాజాగా స్పష్టం చేశాడు. సినిమాలో సిద్ధులకొండ అనే ఒక ప్రాంతం ఉంటుంది. అక్కడ శివుడి విగ్రహం ఉంటుంది. చిరంజీవి శివుడికి దండం పెట్టే సన్నివేశాన్ని ఫస్ట్ షూట్ కింద షూట్ చేశారు.

ఇదొక్కటే కాదు, సినిమాలో చిరంజీవి చేతిలో ఓ ఆయుధం ఉంటుంది. అది శివుడి అంశతో తయారైన తిరుగులేని ఆయుధంగా దర్శకుడు చెప్పుకొచ్చాడు. రామాయణంలో సీత కోసం రాముడు వెళ్లినట్టు... విశ్వంభరలో తన ప్రేయసి కోసం విశ్వంభర అనే లోకానికి వెళ్తాడు హీరో. అక్కడ కూడా కొన్ని దైవిక అంశాల్ని దర్శకుడు చొప్పించాడు. ఇలా విశ్వంభరలో కూడా భక్తిరస సన్నివేశాలు అక్కడక్కడ వస్తాయి.

ఇప్పటివరకు మనం పెద్ద సినిమాల గురించే చెప్పుకున్నాం. సినిమాకు పాన్ ఇండియా అప్పీల్ ఇచ్చేందుకు ఇలా భక్తిరసాన్ని కూడా జోడిస్తున్నారు. అయితే కొన్ని చిన్న సినిమాలు కూడా పౌరాణిక అంశాలతో తెరకెక్కుతున్నాయి. ఎల్లమ్మ టైటిల్‌తో ఆల్రెడీ ఓ సినిమా రూపొందింది. దుర్గాదేవి మహిమలతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఇక ఆది సాయికుమార్ *శంభాల* అనే సినిమా చేస్తున్నాడు. ఇందులో కూడా డివోషనల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ సినిమాలో ఆది సాయికుమార్, భౌగోలిక శాస్త్రవేత్తగా కనిపించనున్నాడు. ఇందులో ప్రకృతిని మించిన దైవత్వాన్ని చూపించబోతున్నారు. కంటికి కనిపించని ఆ శక్తి, భూమిని నడిపిస్తుందనే విషయాన్ని చెబుతున్నారు.

ఇక *అరి, భక్తప్రహ్లాద, మిరాయి* సినిమాలు కూడా జాబితాలో ఉన్నాయి. రానా హీరోగా *భక్త ప్రహ్లాద* ప్రాజెక్టు చాన్నాళ్లుగా నలుగుతోంది. అది సెట్స్ పైకి ఎప్పుడు వస్తుందో చూడాలి. అటు అరి అనే మరో చిన్న సినిమా కూడా దైవత్వాన్ని చూపించబోతోంది. అరిషడ్వార్గాల చుట్టూ నడిచే ఈ కథలో పేరు చెప్పని దేవుడి పాత్రను చూపించారు. మరోవైపు తేజ సజ్జ చేస్తున్న మిరాయి సినిమాలో కూడా పౌరాణిక అంశాలు, దేవుడి మహిమలు ఉంటాయనే ప్రచారం నడుస్తోంది.

ఇలా తెలుగు సినిమా ఇప్పుడు పౌరాణికాలు, భక్తిరసం చుట్టూ తిరుగుతోంది.

# Unveiling The Box Of Your Luxury Home

**SESHAIAH BELLAM**
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**